# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ - జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 212, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -27 - నవంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్...

## భారత్ తీవ్ర ఆందోళన




2

- శాంతియుత నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదన్న భారత్
- హిందువులు, మైనార్టీలకు రక్షణ కల్పించాలని బంగ్లా ప్రభుత్వానికి సూచన
- న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పని చేస్తున్న వారి అరెస్ట్ సరికాదన్న భారత్

## 26/11 ముంబై మారణహోమానికి 16 ఏళ్లు



2

ఈ సంఖ్య చూడగానే ముందుగా గుర్తొచ్చేది దేశ ఆర్థిక రాజధాని ముంబై ఉగ్రదాడి ఘటనే. మహా నగరంలో జరిగిన మారణహోమానికి నేటికి 16 ఏళ్లు. నాటి చీకటి రోజును భారతీయులు ఎప్పటికీ మర్చిపోలేరు. సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించిన పాకిస్థానీ ఉగ్రవాదులు.. నగరంలో మారణహోమాన్ని సృష్టించారు.

న్యాయవ్యవస్థ ఉన్నది ప్రతిపక్ష పాత్ర పోషించడానికి కాదు..

## రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్



2

- మీడియా, దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థల పాత్ర కూడా తామే పోషించాల్సి వస్తోందన్న రాహుల్
- ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలకు ప్రత్యేక స్థానం ఉందన్న జస్టిస్ చంద్రచూడ్
- న్యాయ వ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్న అపోహ చాలామందిలో ఉందన్న మాజీ సీజేఐ

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు



2

- సీఎం అవగాహనా రాహిత్యంతో మాట్లాడితే ఎలా అని ప్రశ్న
- అదానీకి కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని ఆగ్రహం
- చిట్టినాయుడి చిప్ దొబ్బినట్లుగా ఉందని ఎద్దేవా

# మోడీ ముందు మోకారిల్లడానికి వెళ్లడం లేదు

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ప్రభుత్వం కార్పస్ ఫండ్ కింద విరాళాలు సేకరించాలని నిర్ణయించింది
- మోడీ ముందు మోకారిల్లడానికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు
- దానీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఇచ్చిన రూ.100 కోట్లను తిరస్కరిస్తున్నాం
- ప్రతిసారీ కేటీఆర్ దమ్ముంటే తనను అరెస్టు చేసుకోండని సవాల్ చేస్తున్నారు



హైదరాబాద్ : కుబేరుడు గౌతమ్ అదానీ మీద దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయనపై కేసు నమోదు చేసేందుకు అమెరికా సిద్ధపడింది. దానిపై వివాదం ఇంకా నడుస్తూనే ఉంది.

కానీ..
కొందరు ఆ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అప్పనంగా ఇచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమ మీద, తమ ప్రభుత్వం మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అందుకే.. అదానీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఇచ్చిన రూ.100 కోట్లను తిరస్కరిస్తున్నామని ప్రకటించారు. తమ ప్రభుత్వ అధికారి జయేశ్ రంజన్ ద్వారా విరాళాలు వాపస్ చేస్తున్నట్లు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారని వెల్లడి

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్



2లో

- గజేంద్రసింగ్ షెకావత్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందన్న పవన్
- తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరామన్న పవన్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో

## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు... షెడ్యూల్ విడుదల



2

- ఏపీలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ
- మరో మూడు రాష్ట్రాల్లో మూడు ఖాళీలు
- మొత్తం 6 రాజ్యసభ ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్
- అదే రోజున ఓట్ల లెక్కింపు

## అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం: గుడివాడ అమర్ నాథ్




2లో

- సెకీతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్న అమర్ నాథ్
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని మండిపాటు
- ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేశారని విమర్శ



యాభై రోజులు జనంలోనే...

# రోడ్ మ్యాప్

- ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల పాటు టైం ఇచ్చిన జగన్ ఇపుడు జనంలోకి
- ఎంపీ సీట్ల ప్రాతిపదికన జగన్ టూర్ సాగుతుంది
- సమస్యల వినతి పత్రాలు తీసుకుంటారని అదే విధంగా గ్రౌండ్ లెవెల్ లో కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో వాకబు
- కూటమి పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారా లేదా అన్నది కూడా జగన్ నేరుగా జనాల నుంచే అభిప్రాయ సేకరణ చేపడుతారు

అమరావతి : రెడీ చేసిన జగన్ వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ కొత్త ఏడాది జనం లోకి రావాలని చూస్తున్నారు. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల పాటు మిగతా..2లో

# కేసీఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితో సంకల్ప దీక్షలు..

- నవంబర్ 29న 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్ష దివస్
- 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్
- 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్ అని.. మహానాయకుడు కేసీఆర్
- నవంబర్ 29న దీక్షా దివస్ చేపట్టి డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో ముగిస్తామని వెల్లడి




వివరాలు 2లో..

హైదరాబాద్ : నాటి తెలంగాణ కల.. మలి దశ ఉద్యమం.. సాధించిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉద్యమ స్మృతులను

## మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే అంశంపై సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు



- తదుపరి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చన్న సంజయ్ రౌత్
- తమ తమ పార్టీల కోసం ఏక్‌నాథ్, అజిత్ పవార్ సొంతంగా నిర్ణయాలు తీసుకోలేరని వ్యాఖ్య
- ఇతర పార్టీలకు సీఎం పదవి అవకాశం ఉండకపోవచ్చన్న సంజయ్ రౌత్

## జగన్ మీద సీబీఐ...చెల్లెమ్మ డిమాండ్!



2లో

- జగన్ మీద అని నేరుగా కాదు ఆయన ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల మీద సీబిఐ విచారణను ఆమె కోరుకుంటున్నారు
- జగన్ అనుమతులు ఇచ్చారు అన్న దాని మీద అగ్ర సంస్థలతో దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు షర్మిల లేఖ
- కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అదానీ విషయంలో ఆందోళన చేస్తోంది

అమరావతి : ఒకనాడు సీబీఐ జగన్ ని అరెస్ట్ చేస్తే జగనన్న విడిచిన బాణంగా జనంలోకి వచ్చి వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన సొంత చెల్లెమ్మ వైఎస్ షర్మిల ఇపుడు జగనన్న మీదనే సీబీఐ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే జగన్ మీద అని నేరుగా కాదు ఆయన ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాల మీద సీబీఐ విచారణను ఆమె కోరుకుంటున్నారు. అదానీతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాల మీదనే సీబీఐ విచారణకు ఏపీసీసీ చీఫ్ హోదాలో షర్మిల డిమాండ్ చేస్తున్నారు.

### బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్ట్...

# భారత్ తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ : ఇస్కాన్ గురువు చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మాచారిని బంగ్లాదేశ్ ప్రభుత్వం అరెస్ట్ చేయడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల భద్రత పట్ల విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మాచారి గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి ఆయన పలు వ్యాఖ్యలు చేసినట్లు బంగ్లాదేశ్ మీడియా కథనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఢాకా విమానాశ్రయంలో పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఆయనకు కోర్టు బెయిల్‌ను నిరాకరించింది. ఆయన అరెస్ట్‌ను నిరసిస్తూ పలు సంఘాలు బంగ్లాదేశ్‌లో ఆందోళనలు చేపట్టాయి. చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మాచారి అరెస్ట్, బెయిల్ నిరాకరణపై భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని భారత్ పేర్కొంది. హిందువులు, మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరినట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. బంగ్లాలో ఇప్పటికే హిందువులు, మైనార్టీలపై తీవ్రవాద గ్రూప్‌లు దాడులు చేస్తున్నాయని, ఇలాంటి సమయంలోనే అరెస్ట్ ఘటన ఆందోళనకరమని భారత్ పేర్కొంది. బంగ్లాదేశ్‌లో మైనార్టీ ఇళ్లలో దోపిడీలు, విధ్వంసం, దేవాలయాలను అపవిత్రం చేయడం వంటి దారుణాలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేసింది. శాంతియుత సమావేశాల ద్వారా న్యాయబద్ధమైన డిమాండ్ల కోసం పనిచేస్తున్న వారిని అరెస్ట్ చేయడం దురదృష్టకరమని పేర్కొంది.

కేంద్రం జోక్యం కోరిన ఇస్కాన్

చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మాచారి అరెస్ట్ విషయంలో జోక్యం చేసుకోవాలని ఇస్కాన్ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఆయన విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇస్కాన్ అనేది శాంతి, ప్రేమగల భక్తి ఉద్యమమని తెలిపారు.

# 26/11 ముంబై మారణహోమానికి 16 ఏళ్లు

మొదటి పేజి తరువాయి

ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారు. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో తొమ్మిది మంది ఉగ్రవాదులు మతమయ్యారు. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ సహా అనేక ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులు జరిపారు. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి అజామ్ ఛీమా కీలక సూత్రధారిగా గుర్తించారు. దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులకు అజామ్ శిక్షణ ఇచ్చినట్లు అమెరికా నిఘా వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాది కసబ్‌ను సజీవంగా పట్టుకున్నారు. కోర్టు ఉరి శిక్ష విధించడంతో 2012 నవంబర్ 21న పూణేలోని ఎరవాడ జైలులో ఉరి తీశారు. 26/11 పేలుళ్ల ఘటన మాత్రమే కాకుండా ఇతర బాంబు పేలుళ్లకు కూడా అజామ్ సూత్రధారిగా వ్యవహరించారు. 2006లో ముంబై రైళ్లలో జరిగిన బాంబు పేలుడు వెనుక అతని హస్తం ఉందని అప్పట్లో తేల్చారు. ఈ పేలుళ్లలో 188 మంది ప్రాణాలు కోల్పోగా.. 800 మంది దాకా తీవ్రంగా గాయపడ్డారు.

## న్యాయవ్యవస్థ ఉన్నది ప్రతిపక్ష పాత్ర పోషించడానికి కాదు.. రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై మాజీ సీజేఐ జస్టిస్ చంద్రచూడ్

న్యాయ వ్యవస్థ ఉన్నది ప్రతిపక్ష పాత్ర పోషించడానికి కాదని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. చట్టాలను పరిశీలించేందుకు మాత్రమే న్యాయ వ్యవస్థ వుందని పేర్కొన్నారు. పార్లమెంటు, శాసనసభల్లో న్యాయవ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని ప్రజలు అనుకోకూడదని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల మాట్లాడుతూ.. మీడియా, దర్యాప్తు సంస్థలు, న్యాయ వ్యవస్థల తరఫున కూడా తాము ఒంటరిగానే పనిచేస్తున్నామని, భారతదేశ వాస్తవికత ఇదేనని విమర్శించారు. తాజాగా 'ఏఎన్ఐ'కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ రాహుల్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి ప్రత్యేక స్థానం ఉందని నొక్కి చెప్పారు. ప్రతిపక్ష నేత వ్యాఖ్యలపై మాట్లాడటం తనకు ఇష్టం లేదని చెప్పిన జస్టిస్ చంద్రచూడ్.. తాను ఇక్కడికి వచ్చింది ఆ విషయంపై మాట్లాడడానికి కాదన్నారు. "అయితే నేనిక్కడ ఒక విషయం చెప్పదలచుకున్నాను. పార్లమెంటులో, లేదంటే శాసనసభలో న్యాయ వ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రజలను భావించకూడదు. న్యాయ వ్యవస్థ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని చాలామందిలో ఓ అపోహ ఉంది. కానీ, అది నిజం కాదు, మేమున్నది చట్టాలను పరిశీలించేందుకే" అని జస్టిస్ చంద్రచూడ్ వివరించారు.

## గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించాం: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ఆయన భేటీ కాసేపటి క్రితం ముగిసింది. సమావేశం ముగిసిన అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ... గజేంద్రసింగ్ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. గతంలో ఆయన జలశక్తి మంత్రిగా ఉన్నప్పుడు పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతగానో సహకరించారని తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి సంబంధించి గజేంద్రసింగ్ కు 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని పవన్ వెల్లడించారు. తమ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని గజేంద్రసింగ్ ను కోరామని చెప్పారు. మరోవైపు పవన్ కల్యాణ్ ఈరోజు కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర జలశక్తి మంత్రి, కేంద్ర రైల్వే మంత్రి, కేంద్ర పంచాయతీ శాఖ మంత్రితో భేటీ కానున్నారు. రేపు పార్లమెంట్ లో ప్రధాని మోదీతో సమావేశం కాబోతున్నారు.ద

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అదానీకి తాము కొన్ని ప్రాజెక్టులు కట్టబెట్టినట్లు ముఖ్యమంత్రి అవాస్తవాలు చెప్పారన్నారు. సీఎం అవగాహనారాహిత్యంతో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. అదానీ కొన్ని ప్రతిపాదనలను తమ ముందుకు తీసుకువస్తే నాటి సీఎం కేసీఆర్ తిరస్కరించారన్నారు. అదానీకి తాము రెడ్ సిగ్నల్ చూపిస్తే... రేవంత్ రెడ్డి మాత్రం రెడ్ కార్పెట్ వేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి నిన్నటి ప్రెస్ మీట్ అంతా నిరాశ, నిస్పృహతో కనిపించిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీతో తిట్లు పడిన తర్వాత వెనక్కి తగ్గాల్సి వస్తుందన్న బాధతో తనను కూడా ఇష్టమొచ్చినట్లు తిట్టాడన్నారు. రేవంత్ రెడ్డికి ఆయన అనుకున్న ముఖ్యమంత్రి పదవి వచ్చిందని, ఇక కావాల్సినంత దోపిడి జరుగుతోందన్నారు. అయినప్పటికీ తమను ఎందుకు తిడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నిన్న ఆయన మాట్లాడిన మాటలు విన్న తర్వాత చిట్టినాయుడి చిప్ దొబ్బినట్లుగా అనిపించిందన్నారు. జాతీయ ప్రాజెక్టులను తాము అదానీకి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలను తక్కువ అంచనా వేస్తూ... వాళ్లను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ఎవరూ విశ్వసించడం లేదన్నారు. రక్షణ శాఖ ఇచ్చిన ప్రాజెక్టులను తమకు ఆపాదిస్తున్నారని... మరి రాజ్‌నాథ్ సింగ్ ఏం చేస్తున్నట్లు అని చురక అంటించారు. కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులను తాము ఇచ్చినట్లుగా చెప్పడం ఏమిటన్నారు. చిట్టినాయుడు ఓ మూరు?డు అని... ఆయన ఎవరు చెప్పినా వినరని ఎద్దేవా చేశారు. తమ హయాంలో మైక్రోసాఫ్ట్ నుంచి పెట్టుబడులు తీసుకువచ్చామన్నారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్‌ను తాము తీసుకు వస్తే అదానీ డేటా సెంటర్ అని సీఎం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సబ్జెక్ట్ తెలియకుండా ఏది పడితే అది మాట్లాడితే తెలంగాణ గౌరవం తగ్గుతుందన్నారు. తానేదో అదానీని కలిశానని రేవంత్ రెడ్డి ఫొటో రిలీజ్ చేశారని, తాను దావోస్‌లో ఆయనను కలిశానని, సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేశానని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డిలా ఇంటికి పిలిపించుకొని నాలుగు గంటలు రహస్యంగా మాట్లాడలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డిలా కాళ్లు పట్టుకొనే పనులు తాము చేయలేదన్నారు. కొండారెడ్డిపల్లిలో రేవంత్ రెడ్డి గెలుపు కోసం పని చేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రేవంత్ రెడ్డి ఓ శాడిస్ట్ సీఎం అని విమర్శించారు.

## అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం: గుడివాడ అమర్ నాథ్




సోలార్ విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకోలేదని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్ నాథ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతోనే ఒప్పందం చేసుకుందని చెప్పారు. అదానీ సంస్థతో వైసీపీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని... నారా లోకేశ్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని అమర్ నాథ్ చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ప్రశ్నించే హక్కు లేకుండా చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కార్యక్రమాలను అమలు చేశామని చెప్పారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని జగన్ ఏర్పాటు చేశారని తెలిపారు. రైల్వే భవనాల నిర్మాణానికి తమ ప్రభుత్వం 52 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విశాఖలో వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

# మోడీ ముందు మోకారిల్లడానికి వెళ్లడం లేదు

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. / కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలతో అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ రూ.100 కోట్ల విరాళాన్ని అందించారు. అయితే.. ఈ విరాళాలు రాష్ట్రానికి తీసుకోవడం లేదని తిరస్కరిస్తున్నట్లుగా రేవంత్ ప్రకటించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్ ఈ విషయాన్ని వెల్లడించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ప్రభుత్వం కార్పస్ ఫండ్ కింద విరాళాలు సేకరించాలని నిర్ణయించిందని, అదానీ సహా చాలా సంస్థలు విరాళాలు ఇచ్చాయని సీఎం ప్రకటించారు. కానీ.. కొందరు ఆ మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి అప్పనంగా ఇచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమ మీద, తమ ప్రభుత్వం మీద అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అందుకే.. అదానీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఇచ్చిన రూ.100 కోట్లను తిరస్కరిస్తున్నామని ప్రకటించారు. తమ ప్రభుత్వ అధికారి జయేశ్ రంజన్ ద్వారా విరాళాలు వాపస్ చేస్తున్నట్లు అదానీ గ్రూప్‌నకు లేఖ రాశారని వెల్లడించారు. తమ ప్రజాప్రభుత్వంపై తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వొద్దని, తాను, తన సహచర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు రేవంత్ స్పష్టం చేశారు. విరాళాలతో లక్షలాది మంది యువతకు నైపుణ్యాలను కల్పించాలని అనుకున్నామని, రాజకీయ విమర్శల నేపథ్యంలో విరాళాన్ని రిటర్న్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీ వ్యవహారంలో బయట జరుగుతున్న పరిణామాలకు తమ ప్రభుత్వానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. కావాలని కొంత మంది తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని, అందుకే.. ఆ అంశంతో ముడిపెట్టవద్దనే 100 కోట్లు వద్దన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఏ సంస్థ కూడా ఇంకా రూపాయి నిధులు కూడా జమ చేయలేదని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి అన్ని కాంట్రాక్ట్ సంస్థలకు అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధన ప్రకారమే కాంట్రాక్టులు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. మోడీకి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రంతో న్యాయబద్ధంగా కొట్లాడుతామని స్పష్టం చేశారు. మరోసారి రేపు ఢిల్లీకి వెళ్తున్నట్లు రేవంత్ చెప్పారు. తాము కేవలం అసెంబ్లీ స్పీకర్ ఇంట్లో పెళ్లికి వెళు_న్నామని, ఎలాంటి రాజకీయ పర్యటన కాదని పేర్కొన్నారు. అదే సందర్భంలో ఒకవేళ మంత్రులు అందుబాటులో ఉంటే వారిని సైతం కలుస్తామని వెల్లడించారు. తాము మోడీ ముందు మోకారిల్లడానికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి నిలదీసేందుకే వెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ గురించి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిసారీ కేటీఆర్ దమ్ముంటే తనను అరెస్టు చేసుకోండని సవాల్ చేస్తున్నారని అన్నారు. అయితే.. జైలుకు వెళ్లి వచ్చిన వారంతా ముఖ్యమంత్రులు అవుతున్నారని కేటీఆర్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మరి అలాంటప్పుడు కేసీఆర్ ఫ్యామిలీలో ముందు పోయింది కవిత కదా.. కేటీఆర్ చెల్లె కవిత జైలుకు వెళ్లినప్పుడు ఆ అవకాశం కేటీఆర్‌కు ఎలా అవకాశం దక్కుతుందని ఎద్దేవా చేశారు.

# యాభై రోజులు జనంలోనే... రోడ్ మ్యాప్

మొదటి పేజి తరువాయి



టైం ఇచ్చిన జగన్ ఇపుడు జనంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని అంటున్నారు. కొత్త ఏడాది సంక్రాంతి పండుగ తరువాత జగన్ జిల్లాల టూర్లకు రంగం సిద్ధం చేస్తున్నారు. / ఈ మేరకు పార్టీ యంత్రాంగం రోడ్ మ్యాప్ ని సిద్ధం చేసింది. ఏపీలో ఉన్న పాతిక ఎంపీ సీట్ల ప్రాతిపదికన జగన్ టూర్ సాగుతుందని అంటున్నారు. ప్రతీ పార్లమెంట్ పరిధిలో జగన్ రెండు రోజుల పాటు మకాం చేస్తారు అని అంటున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలతో పాటు జనంతోనూ మమేకం అవుతారని వారి నుంచి సమస్యల వినతి పత్రాలు తీసుకుంటారని అదే విధంగా గ్రౌండ్ లెవెల్ లో కూటమి ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో వాకబు చేస్తారు అని అంటున్నారు. ఇక ప్రతి లోక్ సభ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఈ ఏడు అసెంబ్లీ సీట్ల పరిధిలోని పార్టీ ఇంచార్జిలు కీలక నేతలతో జగన్ చర్చిస్తారు అని అంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఎలా ప్రజలలోకి తీసుకుని వెళ్ళాలో కూడా ఆయన వారికి దిశా నిర్దేశం చేస్తారు అని అంటున్నారు. పార్టీని గ్రాస్ రూట్ లెవెల్ లో ఏ విధంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది అన్న దాని మీద జగన్ వారితో చర్చిస్తారు అని అంటున్నారు. ఇక కూటమి పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారా లేదా అన్నది కూడా జగన్ నేరుగా జనాల నుంచే అభిప్రాయ సేకరణ చేపడుతారు అని అంటున్నారు. ప్రభుత్వం అందించే పథకాలు ఏ విధంగా జనాలకు చేరుతున్నాయి, ఇంకా వారికి దక్కాల్సింది ఏముంది వారికి ఏ విషయంలో సంతృప్తి ఉంది, దేని మీద అసంతృప్తి ఉంది అన్నది కూఒడా డైరెక్ట్ గా జగన్ తెలుసుకునే ప్రయత్నం చేస్తారు అని అంటున్నారు. ఇక వైసీపీ హయాంలో ఏ విధంగా పథకాలు అందాయి, ఇపుడు అందుతున్నాయా లేదా అన్నది కూడా జగన్ బేరీజు వేసి తెలుసుకోనున్నారు. ఇక వైసీపీ పెట్టాక జగన్ నేరుగా పార్టీ నేతలను ముఖ్యంగా గ్రౌండ్ లెవెల్ లో ఉన్న వారిని ఇంతలా కలుకున్నది ఎపుడూ లేదు. అయితే ఇపుడు పూర్తి స్థాయి అట్టడుగు నేతలతో మాట్లాడుతారు అని అంటున్నారు. ఇక రానున్న రోజులలో తాడేపల్లి కేంద్ర కార్యాలంలో ప్రతీ రోజు ఒక గంట పాటు పార్టీ క్యాడర్ కి కేటాయించాలని నిర్ణయించుకున్నారు అని అన్నారు. పాటుర్టీ . పాటునేతలతో పాటు ప్రజలకు కూడా ఈ అవకాశం ఇస్తున్నారు అని అంటున్నారు. దాంతో మొత్తం పార్టీ టాప్ టూ బాటం అంతా ప్రక్షాళన చేయాలని కూడా నిర్ణయించుకున్నారు అని అంటున్నారు. మొత్తానికి జమిలి ఎన్నికల నేపథ్యంలో కూడా జగన్ పార్టీ గేర్ పూర్తిగా మార్చబోతున్నారు అని అంటున్నారు. చూడాలి మరి జగన్ రోడ్ మ్యాప్ ఎలా ఉండబోతోంది ఏమిటి అన్నది.

## జగన్ మీద సీబీఐ...చెల్లెమ్మ డిమాండ్!

మొదటి పేజి తరువాయి

అంతే కాదు గత వైసీపీ ప్రభుత్వం హడావుడిగా అర్ధరాత్రి అనుమతులు ఆ విద్యుత్ ప్రాజెక్టులకు ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో కూడా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం ఈ విద్యుత్ ఒప్పందాల విషయమే కాదు విశాఖ గంగవరం పోర్టుని అదానీ కంపెనీకి అప్పగించడం పట్ల కూడా సమగ్రమైన విచారణ జరిపించాలని షర్మిల గట్టిగా కోరుతున్నారు. ఏకంగా ఏపీలో ఎన్నెన్ని వాటికి సంబంధించి అదానీ కంపెనీలకు జగన్ అనుమతులు ఇచ్చారు అన్న దాని మీద అగ్ర సంస్థలతో దర్యాప్తు జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు షర్మిల లేఖ రాశారు. ఇక అదానీతో మాజీ సీఎం జగన్ చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కూడా ఆమె ఆ లేఖలో కోరారు. అదానీతో ఒప్పందం రాష్ట్రానికి పెను భారం అన్నారు. ఇవన్నీ అక్రమ ఒప్పందాలే అని ఆమె అంటూ దాని వల్ల ఏకంగా పాతికేళ్ల పాటు ఏపీ ప్రజలపై లక్షన్నర కోట్ల రూపాయల భారం పడుతోందని అన్నారు. అందువల్ల తక్షణమే అదానీతో జరిగిన ఒప్పందాలను రద్దు చేసి, ఆ కంపెనీని ఏపీ ప్రభుత్వం బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని కూడా షర్మిల కోరడం విశేషం. ఇదిలా ఉంటే అదానీపై అమెరికాలో కేసు నమోదు కావడంతో గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశల సందర్భంగా కూడా అదానీ అంశం కీలకంగా మారి సభ వాయిదాకు దారి తీసింది. ఇక ఏపీలో అయితే జగన్ మీద అధికార విపక్ష పార్టీలు అన్నీ వేలెత్తి చూపుతున్నాయి. ఒకనాడు ఆయన మంత్రివర్గంలో విద్యుత్ శాఖను చూసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సైతం వైసీపీ ప్రభుత్వం నాడు తీసుకున్న నిర్ణయాలలో తన ప్రమేయం లేదని చెప్పారు. ప్రభుత్వమే నేరుగా తీసుకున్న డెసిషన్ అని అన్నారు ఇపుడు షర్మిల అయితే సీబీఐ విచారణను కోరుతున్నారు. మొత్తం మీద జగన్ మీద షర్మిల సరైన సమయం చూసి బాణం వేశారని అంటున్నారు. అప్పుడు సీబీఐ విచారణ జరిగితే జగన్ వదిలిన షర్మిల బాణం ఇపుడు ఆయనకే ఎదురు తిరిగి ఆయన మీదనే రెండోసారి సీబీఐ ని వేయమని కోరుతున్నారు అంటే రాజకీయంగా ఇది వైరల్ అవుతోంది. అయితే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అదానీ విషయంలో ఆందోళన చేస్తోంది. పీసీసీ చీఫ్ గా షర్మిల ఈ డిమాండ్ చేశారు అని అంటున్నారు. మరి దీని మీద టీడీపీ కూటమి ఏ రకమైన నిర్ణయం తీసుకుంటుంది అన్నది అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## మహారాష్ట్ర తదుపరి సీఎం ఎవరనే అంశంపై సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు




మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే అంశంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా చేశారని తెలిపారు. ఇక, తమ పార్టీ కోసం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సొంతగా నిర్ణయం తీసుకోలేరన్నారు. వీరిద్దరి పార్టీలు ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కనుసన్నుల్లో నడుస్తాయన్నారు. ప్రస్తుతం బీజేపీ మెజార్టీ సీట్లు సాధించిందని, కాబట్టి కూటమిలోని ఇతర పార్టీల వారికి అవకాశం ఉండకపోవచ్చన్నారు. మహారాష్ట్ర ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం నేటితో ముగియనుంది. గడువులోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుంటే రాష్ట్రపతి పాలన విధించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వార్తలు వస్తున్నాయి. బీజేపీ మెజార్టీ సీట్లు గెలిచినందున ఆ పార్టీకి అవకాశం వస్తుందని, దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కేసీఆర్ దీక్షా దివస్ స్ఫూర్తితో సంకల్ప దీక్షలు..

మొదటి పేజి తరువాయి

మీడియా ముఖంగా పంచుకున్నారు. మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. / 2009, నవంబర్ 29న కేసీఆర్ నిరాహార దీక్ష ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27, 2001న గులాబీ జెండాను ఎగరేసిన నాయకుడు కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. 60 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్ అని.. మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. అందుకే.. నవంబర్ 29, 2009ను తెలంగాణ రాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా అభివర్ణించారు. ఆ సమయంలో 3 కోట్ల తెలంగాణ ప్రజలు తమ రాష్ట్రం తమకు కావాలని నినదించారని అన్నారు. అలాగే.. కేసీఆర్ సచ్చుడే తెలంగాణ వచ్చుడో అన్న తెగువను ప్రదర్శించిన రోజది. ఈ నినాదంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ కదిలించిన సందర్భం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. కేసీఆర్ స్ఫూర్తితో మళ్లీ కేంద్ర పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష అని అభిప్రాయపడ్డారు. అందుకే.. నవంబర్ 29న 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున దీక్ష దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వం ఉద్యమంతోపాటు పరిపాలనలోనూ చెరగని ముద్ర వేసిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. 26న సన్నాహక సమావేశాలు ఉంటాయని, 29న నిమ్స్‌లో అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లుగానూ కేటీఆర్ పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు కదంతొక్కి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 29న దీక్షా దివస్ చేపట్టి డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో ముగిస్తామని వెల్లడించారు. తెలంగాణ తల్లికి ప్రణ మిల్లుతూ ఈ ఉత్సవాలు జరుపుతామని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రతీ నాయకుడూ భాగ స్వామ్యులు కావాలని కోరారు.

### ప్రమాణ స్వీకారం తర్వాత

## అదానీకి ట్రంప్ గుడ్‌న్యూస్ చెబుతారా?.. అటార్నీ ఏమన్నారంటే?

అదానీపై 265 మిలియన్ డాలర్ల లంచం కేసు

ఈ కేసును లోపభూయిష్టమైనదిగా భావిస్తే కేసును ఉపసంహరించుకోవచ్చన్న న్యాయవాది రవి బాత్రా

చట్టం ఉన్నది ఒకరి ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కాదని స్పష్టీకరణ




భారత బిలియనీర్ గౌతం అదానీపై అమెరికాలో నమోదైన 265 మిలియన్ డాలర్ల లంచం కేసుపై ఇండియన్-అమెరికన్ ప్రముఖ న్యాయవాది ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును అనర్హమైనదిగా, లోపభూయిష్టమైనదిగా అభివర్ణించిన ఆయన డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక కేసును ఉపసంహరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి కొత్త అధ్యక్షుడికి కొత్త టీం ఉంటుందని అటార్నీ రవి బాత్రా పేర్కొన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ విశ్వాసం లేని ఏ ప్రాసిక్యూషన్‌నైనా ఉపసంహరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. చట్టం ఉన్నది ఒకరి ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకోవడానికి కాదని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం వద్ద అదానీ ఈ సమస్యను లేవనెత్తే అవకాశం ఉందని చెప్పారు. క్రిమినల్ లేదంటే సివిల్ అభియోగాలు లోపభూయిష్టంగా ఉన్నట్టు భావిస్తే కొత్త అధ్యక్షుడు ట్రంప్ కొత్త న్యాయ విభాగం, సెక్యూరిటీ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) క్రిమినల్, సివిల్ కేసులను ఉపసంహరించుకోవచ్చని బాత్రా వివరించారు.

# ఎ.డి. మీద విచారణ చేయాలనీ కలెక్టర్ నీ కోరిన ఏమ్. సులోచన



**పొదిలి /నవంబర్ 26(జనం రిపోర్టర్):** గత కొన్ని సంవత్సరాలుగా ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల అభివృద్ధి నిరోధక కురాలిగా మారిన ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన మీద వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించమని కోరిన జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ సులోచన రాణి ప్రకాశం జిల్లాలో అర్హులైన దివ్యాంగులు కొన్ని సంవత్సరాలు నుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ఫలాలు అందుకోవాలని ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గారి వల్ల దివ్యాంగుల అభివృద్ధి గాడి తప్పిందనె చెప్పాలి.. అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన వలన దివ్యాంగులు ఏ విధంగా నష్టపోతున్నారో తమ దృష్టికి తీసుకు వస్తున్నాము. 1.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలలో నివసిస్తున్న దివ్యాంగులు ఒంగోలుకు వచ్చి వారు ఇచ్చిన వినతి పత్రాల మీద చర్యలు తీసుకోకపోగా, వారి సమస్యను పరిష్కరించకపోగా కొన్ని రోజుల తర్వాత వారి మొబైల్ కు మీ సమస్య పరిష్కరించామని మీరు ఇచ్చిన అర్జీని క్లోజ్ చేయడం జరిగిందని మెసేజ్ రావటంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక పలువురు దివ్యాంగులు పదేపదే ఇచ్చినా అర్జీలను మరలా మరలా ఒంగోలులో సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇస్తున్నారు. గత 6 నెలల నుండి ఇచ్చిన దివ్యాంగుల అర్జీలను ఒకసారి పరిశీలించి విచారించినట్లయితే తమరికే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని తెలియజేసుకుంటున్నాము. 2.ఒంగోలు శిక్షణా మరియు ఉత్పత్తి కేంద్రంలో తయారవుతున్న ట్రై సైకిళ్ళ తయారీని గత సంవత్సర కాలంగా అర్థాంతరంగా నిలిపివేయడంతో ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్. టి. ఆర్., కృష్ణ మరియు ఉభయగోదావరి జిల్లాలకు సరఫరా చేయాల్సిన ట్రై సైకిళ్ళు సకాలంలో పంపిణీ చేయకపోవడంతో అర్హులైన దివ్యాంగులు తీవ్రంగా నష్టపోతున్నారు.నిధులు, సిబ్బంది ఉన్న దివ్యాంగులకు పంపిణీ చేసే ట్రై సైకిళ్ల తయారిని నిలిపివేశారు. కాంట్రాక్టర్ కు అసిస్టెంట్ డైరెక్టర్ కు జరిగిన లోపాయకారి ఒప్పందం ఏమిటో తెలియదు కానీ దీనివలన పలు జిల్లాలలోని అర్హులైన దివ్యాంగులు నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమరు ఈ విషయాల మీద సమగ్ర విచారణ జరిపి అసిస్టెంట్ డైరెక్టర్ మీద శాఖ పరిపాలన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. 3.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 2006 సంవత్సరంలో ఒంగోలు సంతపేటలోని దివ్యాంగుల బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల దివ్యాంగ విద్యార్థుల కోసం విద్యతో పాటు వసతిని ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలను ఖర్చు పెడుతున్న క్రమంలో దానిని కూడా ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. దీని మీద కూడా ఒకసారి విచారణ జరిపించినట్లయితే నివ్వరపోయే నిజాలు తెలుస్తాయని జిల్లాలోని దివ్యాంగులు కోరుకుంటున్నారు. 4.ప్రకాశం జిల్లాలో జాతీయ ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్. హెచ్. ఎఫ్. డి. సి) ద్వారా ఇచ్చే రుణాల మంజూరులో పలు ఔకతోకలు చోటుచేసుకున్నాయని ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా రుణాలు మంజూరు చేశారని దీని మీద కూడా సమగ్రంగా విచారణ చేయాలని కోరుకుంటున్నాము. 5.గత ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు త్రిచక్ర మోటార్ వాహనాలను ఇచ్చి 2 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ శాశ్వత రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరు అయ్యే పెట్రోల్ సబ్సిడీని అర్థాంతరంగా కోల్పోతున్నారు. అలాగే ఏదైనా ప్రమాదవశాత్తు వాహనానికి గాని దివ్యాంగుడికి గాని ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ క్లైమ్ కూడా ఇవ్వరు ఎప్పటికప్పుడు అసిస్టెంట్ డైరెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తున్న పట్టించుకున్న పాపాన పోలేదు తమరైన వెంటనే స్పందించి అర్హులైన దివ్యాంగుల త్రిచక్ర మోటార్ వాహనాలకు శాశ్వత రిజిస్ట్రేషన్ జరిపించేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఇలా చెప్పుకుంటూ పోతే అసిస్టెంట్ డైరెక్టర్ గురించి చాలానే ఉంటుంది కనుక తమరు పై విషయాలన్నింటిమీద సమగ్ర విచారణ జరిపించినట్లయితే ప్రకాశం జిల్లాలోని దివ్యాంగులకు న్యాయం జరుగుతుందని వెంటనే స్పందించాలని కోరిన వెంటనే చర్యలు తీసుకుంటారని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్. వి. హెచ్. ఎస్. ఏస్. రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, మదర్ తెరిసా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, వి. హెచ్. పి. ఎస్. నగర అధ్యక్షులు ఉలిచి కోటేశ్వరరావు, పి. రాజేష్, సి.హెచ్. సురేష్, పి. అనిల్, సురేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## మంథని ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థినితో నగ్న పూజ...



**రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్):** మూడనమ్మకాల ముసుగు లో బాలికల హాస్టల్ వసతి గృహంలో దారుణానికి ఒడిగట్టారు. కనక వర్షం కురుస్తుందని, డబ్బు కుప్పలు తెప్పలుగా వచ్చిపడుతుందని ఏకంగా విద్యార్థినితో నగ్న పూజలకు ఒడిగట్టారు. హాస్టల్‌లో వంట పని చేసే వంట మనిషి ఈ దారుణా నికి పాల్పడటం ఇంకా విడ్డూరం. ఈ దారుణ ఘటన పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని బాలికల వసతి గృహంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పొరుగు జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని, తన సోదరితో కలిసి ఉంటుంది. బాలిక తల్లిదండ్రులు పేదవారు కావడంతో ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ అక్క చెల్లెలు చదువుకుంటున్నారు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకున్న హాస్టల్‌లో పనిచేసే ఓ వంట మనిషి దారుణానికి ఒడిగట్టింది. ఆ ఇద్దరు బాలికలను చేరదీసినట్టుగా నటిస్తూ, పెద్ద కుట్రకు తెరదించింది. వారిలో పెద్దమ్మాయికి మాయ మాటలు చెప్పి.. నగ్న పూజలు చేస్తే కనకవర్షం కురుస్తుందని నమ్మించింది. ఆ డబ్బుతో మీ కుటుంబం అంతా సంతోషంగా ఉండవచ్చని నమ్మబలికింది. వంట మనిషి మాయ మాటలు నమ్మిన బాలిక ఆమె చెప్పినట్లు చేయ డానికి అంగీకరించింది. ఈ క్రమంలో వారం క్రితం వంట మనిషి ఉండే గదికి ఓ వ్యక్తిని తీసుకువచ్చింది. అక్కడకి బాలికను పిలిపించి అతని ముందర నగ్నంగా ఉండాలని చెప్పింది. అప్పుడు అతడు ప్రత్యేక పూజలు చేస్తాడని, అప్పుడు డబ్బు బంగారం రాశులు కురుస్తాయని చెప్పింది.దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన ఆ విద్యార్థిని భయంతో అక్కడి నుంచి పారిపోయింది. మంథని పట్టణంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెళ్లి 4 రోజులుగా అక్కడే తలదాచుకుంది. అనంతరం అసలు విషయం బాలిక తల్లిదండ్రులకు విషయం తెలియడంతో స్థానికంగా కలకలం రేగింది. బాలిక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు హాస్టల్ వద్దకు చేరుకుని సదరు వంట మనిషిని నిలదీశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సర్దుమనిగేలా చర్యలు చేపట్టారు. బాలికను ప్రలోభ పెట్టిన మహిళను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు పోక్సో కేసు నమోదు చేసినట్టు మంథని ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకునికి వైద్య ఖర్చులకు సాయం అందించిన విఎచ్ఆర్ ఫౌండేషన్...





**రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్):** డివిజన్ గాంధీనగర్ కి చెందిన, సమీర్ రహమతుల్లా(18) అనే యువకుడు కుటుంబ పరిస్థితుల దృశ్య చదువును మధ్యలోనే ఆపేసి చిన్న చిన్న పనులు చేసుకుంటూ, క్యాటరింగ్ సర్వీసులో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు, అయితే ఇటీవల తన పనికి వెళ్లి విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు ప్రమాదానికి గుర్రై, ప్రాణాపాయ స్థితిలో స్థానిక కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, అయితే తలకు బలమైన గాయం కావడం వల్ల ఇప్పుడే వైద్యులు ఏం చెప్పలేని పరిస్థితి, ఇంత చిన్న వయసులో కుటుంబాన్ని పోషించే బాధ్యత తీసుకున్న ఆ యువకునికి,వివిచ్ఆర్ ఫౌండేషన్ బాసటగా నిలిచింది, 27వ డివిజన్ ఫౌండేషన్ ఇంచార్జ్ ఎన్ యుగేందర్ అభ్యర్థన మేరకు ఫౌండేషన్ ఫౌండర్ వ్యాళ్ల హరీష్ రెడ్డి వెంటనే వైద్య ఖర్చుల నిమిత్తం 10000/- రూపాయలను అందించాలని రామగుండం ఫౌండేషన్ టీం సభ్యులకు ఆదేశించారు. వారి ఆదేశానుసారం వివిచ్ఆర్ ఫౌండేషన్ రామగుండం ఇన్చార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో... ఆ మొత్తాన్ని యువకుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వివిచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు , సదానందం, రాకేష్ ఎం. డి.శఫీ, ఖాన్ లతోపాటు, స్థానిక మహిళ భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారత,రాజ్యాంగ మహోత్సవం వేడుకలు



**నార్పల /నవంబర్ 26(జనం రిపోర్టర్):** ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతిక కాదు ఒక జాతి జీవన విధానం నిరంతర చైతన్య స్ఫూర్తి అనే నీ నాదం నినాదముని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్తున్నటువంటి ముందుకు కొనసాగుతామని తెలియజేశారు. భారత రాజ్యాంగం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ఉత్సవాలను నిర్వహించినటువంటి ప్రజాసంఘాల నాయకులు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి సింగనమల నియోజవర్గ అధ్యక్షులు సీమల నల్లప్ప రాప్తాదు.నియోజవర్గం అధ్యక్షుల సి పుల్లన్న ఏపీ ఎమ్మార్పీఎస్ సింగనమల నియోజకవర్గ అధ్యక్షులు పెద్దకాల లక్ష్మీనారాయణ గడ్డం నాగయ్య పల్లి నాగన్న కేశేపల్లి మీసాల పెద్ద కిష్టప్ప చిన్న కొండన్న ఇతరులు పాల్గొన్నారు

## దీక్షా దివాస్ జిల్లా సన్నాహక సమావేశం..

### బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 26, (జనం రిపోర్టర్): శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఈ నెల 29న రానున్న దీక్షా దివాస్ కు సన్నాహకంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం శాసనసభ్యులు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి ,రంగా రెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహబూబ్ అలీ,ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ నెల 29/11/2024 న రానున్న దీక్షా దివాస్ కు మహబూబ్ అలీ ని ఇంచార్జ్ గా పార్టీ అధిష్టానం నిర్ణయించడం జరిగింది.ఈ ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, మరియు రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రగడ కోటయ్య వర్ధంతి వేడుకలు



**రేపల్లె /నవంబర్ 26(జనం రిపోర్టర్):** చేనేత పితామహుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ ప్రగడ కోటయ్య గారి 29వ. వర్ధంతి రేపల్లె చేనేత సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల, చిలుప నూలు దండలు వేసి ఘనంగా మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య వారి జీవితాంతం చేనేత కార్మికుల కోసం రాజీ లేని పోరాటం చేసినారని, రేపల్లె ప్రాంతము మరియు ఇతర ప్రాంతాలలో సత్యాగ్రహాలు, ఉద్యమాలు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటానికి కృషిచేసినస్తూర్. అలాంటి గొప్ప నాయకుడి ఆలోచనలు, ఆశయాలు ప్రభుత్వాలు అమలు చేసి చేనేత పరిశ్రమను, కార్మికులను ఆదుకోవాలని పేర్కొని కోటయ్య కి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ లో రేపల్లె పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునగాల నాగేశ్వరావు, జొన్నాదుల నాగరాజు ఏ జి పీ, యంగల సంజీవయ్య, పోలిశెట్టి సంబశివరావు, వంగరకిరణ్, పట్టెం లీలాకృష్ణ, కున్నెర్ల సుబ్బారావు, సంఘ మేనే జరు గొర్రె సాంబశివరావు, పోలిశెట్టి శ్రీనివాసరావు, మాచర్ల పండు, చేనేత నాయకులు, కార్మికులు పాల్గొని ఘనముగా నివాళులు అర్పించారు....

## న్యాయ శాస్త్ర విద్యార్థిని లైంగికంగా వేధించి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఇస్లావత్ శ్రావ్య కుటుంబానికి న్యాయం చేయాలి.**

**ఏ ఐ ఎఫ్ డివై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 26, (జనం రిపోర్టర్): మలక్ పేట్ లో రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం తక్రాజ్ గూడా తాండకు చెందిన బంజారా నిరుపేద కుటుంబమైన ఇస్లావత్ రమేష్ కంసీ దంపతులు కూలి పనులు చేస్తూ రూపాయి రూపాయి కూడా గట్టి కూతురిని న్యాయ శాస్త్రం చదివిస్తున్నారు. ఎల్బీనగర్ లో మహాత్మా గాంధీ లా కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్నది ఓ సీనియర్ న్యాయవాది దగ్గర జూనియర్ గా ఉంటూనే కుటుంబం పేదరికంలో ఉండడం వల్ల మలక్ పేట్ ముసరంబాగులోని ఓ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ లో పార్ టైం జాబ్ చేస్తుంది ఆదివారం కన్సల్టెన్సీ యాజమాని నవీన్ కార్యాలయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని శ్రావ్య ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది,అయితే శ్రావ్య ది ఆత్మహత్య కాదని లైంగిక వేధించి హత్య చేశారని అనుమానాలు వ్యక్తమయ్యాయి,శ్రావ్య మృతికి కారకులైన నిందితుడు నవీన్ అతనికి సహకరించిన వారిని విచారణ జరిపి,అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, శ్రావ్య కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, న్యాయ శాస్త్రం చదువుతున్న ఇస్లావత్ శ్రావ్య కుటుంబానికి ముఖ్యమంత్రి స్పందించి న్యాయం చేయాలని ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర నాయకులు ఇస్లావత్ దశరత్ నాయక్ డిమాండ్ చేశారు..

## నాటు స్థావరాలపై దాడులు

### 400 లీటర్ల బెల్లం వూట ధ్వంసం



రేపల్లె నవంబర్ 26 జనం రిపోర్టర్ : అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ,ఒంగోలు వారి ఆదేశాల మేరకు నిజాంపట్నం మండలంలోని దిండి పంచాయతీ పరిధి గల అదవల గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారా కాస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు బాపట్ల ఇ ఎస్ టి ఎఫ్ , ఏ ఇ ఎస్ బి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలోఒంగోలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎస్ఐ రాజేంద్ర, బాపట్ల ఇ ఎస్ టీ ఎఫ్ ఎస్ఐ ఎ శ్రీనివాస రావు మరియు స్థానిక నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ మార్టురి శ్రీరామ్ ప్రసాద్ మంగళవారం వారి వారి సిబ్బందితో కలిసి అదవల ప్రాంతానికి దక్షిన దిశగా 2 కిలోమీటర్ల దూరం లో గల మడ అడవులలో దాడులు నిర్వహించగా మూడు ప్రాంతంలలో నాటు సారా తయారీ కోసం దాచి ఉం చిన మొత్తం 400 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ చెప్పారు. అదేవిదంగా నాటు సారా తయారీ కోసం ఏర్పాటు చేసిన ఒక నాటు సారా బట్టీను ధ్వంసం చేసినట్లు అయన తెలిపారు. నాటు సారాని తాయారు చేసే మరియు అమ్మే వ్యక్తుల పై నిరంతర నిఘా ఉంటుంది కనుక నాటు సారా తయారీ గురించి అమ్మకాల గురించి మీకు ఏమైనా కొత్త సమాచారం తెలిసిన యెడల తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అయన తెలియజేశారు. అంతే కాకుండా నిజాంపట్నం మండలంలో నల్లబెల్లంను నాటు సారా తయారీదారుడికి అమ్మేవారిపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రికరించామన్నారు.గతంలో నాటు సారాని అమ్మినవారిపైన మరియు వారికీ సహకరించిన వారిపై కొన్ని బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసామని అదే విదంగా నాటు సారా తయారిదారులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.అదే విదముగా నాటు సారా సేవించడం అనేది అరోగ్యనికి హానికరం కావున ప్రజలు గుర్తుఎరిగి నడుచుకోవాలని నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సీఐ గారు సూచించారు.ఈ దాడులలో కానిస్టేబుల్ కే.శ్రీనివాసరెడ్డి,పి శ్రీనివాస రెడ్డి మరియు స్టేషన్ డ్రైవర్ పి.భాస్కర్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా). జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల**




అమరచింత వనపర్తి జిల్లా నవంబర్ 26 జనం రిపోర్టర్: కాంగ్రెస్ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు చిన్న ఆరు గ్యారెంటీ లను ఎప్పుడు అమలు చేస్తారని అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయి లీల డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత లోని జిఎస్ భవన్ లోజరిగిన మహిళల సమావేశం.కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు .ప్రతి నెల మహిళల ఆర్థిక భరోసా కింద 2500 నగదు జమ. ఆసరా పెన్షన్లను 2016.నుండి 4016. వికలాంగులకు 4016 నుంచి 6016 కు వెంటనే పెంచి రెట్టింపు పెన్షన్లను అందించాలని కోరారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ మహిళల ఆత్మగౌరవం కు భంగం కలుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ మహిళలు బహిర్భు భూమికి బయటకు వెళ్లే సాంప్రదాయానికి స్వస్తి పలకాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ప్రతి ఇంటికి మరుగుదొడ్డు మంజూరు చేయాలని మరుగుదొడ్డి నిర్మాణానికి 50వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. 500 కే సిలిండర్ సబ్సిడీ. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలులోను పూర్తిస్థాయిలో కావడం లేదని ఈ పథకాలు వర్తించని లబ్ధిదారులను గుర్తించి అధికారులు చొరవ తీసుకోవాలని హితవు పలికారు. లగచర్ల ఘటనలో మహిళలని చూడకుండా కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం దారుణమని ఆమె విమర్శించారు. మహిళల పట్ల జరుగుతున్న దాడులు అత్యాచారాల వ్యతిరేకంగా ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు ఈ సమావేశంలో. ఐద్వా జిల్లా నాయకురాలు అనంతమ్మ. వసంత మాణిక్యమ్మ. శాంత భాగ్యమ్మ మెర్లిన్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు ఎస్ఐ అవగాహన



అమరచింత వనపర్తి నవంబర్ 26 జనం రిపోర్టర్: ట్రాఫిక్ నిబంధనలపై అమరచింత ఎస్సై సురేష్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అమరచింత నాగోల్ కదుమూరు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్తో ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. పాత బస్టాండ్ వద్ద ఆటో లు నిలవడం వల్ల ఇటు పట్టణ ప్రజలకు అటు వ్యాపారస్తులకు పూర్తిగా ఇబ్బంది కలుగుతుందని ఆటోలను గాంధీ విగ్రహం వెనక ఉన్న బీసీ కాలనీ రహదారి పక్కన ఉంచాలని సూచించారు. ప్రతి డ్రైవరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిబంధన ఉల్లంగించినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జమీరుద్దీన్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు 75వ “భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం” శుభాకాంక్షలు



రేపల్లె నవంబర్ 26 జనం రిపోర్టర్ : వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నవంబర్ 26 న 75వ “భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం” సందర్భంగా డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ గారికి నివాళులర్పించి న రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పాత్ర, ప్రాముఖ్యతను గురించి వివరించడంతో పాటుగా... ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు, అక్రమ కేసులతో పాటు ప్రశ్నించే గొంతులను నొక్కడంతో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదన్నారు. విధానాలపై పోరాడుదాం అని పిలుపు ఇచ్చిన డాక్టర్ ఈవూరు గణేష్ . ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని అనుసరించి నడవాలని రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సముచిత న్యాయం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## ఇంటి అద్దె చెల్లించకుంటే ఇక్కడే సూసైడ్ చేసుకుంటా.. పెట్రోల్ బాటిల్ తో యజమాని హల్ చల్ ఎంపీడీవో హామీతో శాంతించిన ఇంటి ఓనర్



అమరచింత వనపర్తి నంబరు 26 జనం రిపోర్టర్: ఇంటి అద్దె చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేసి పెట్రోల్ డబ్బాతో ఎన్టీఆర్ యజమాని హల్ చల్ చేసిన ఘటన వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుంది. వర్షిత మున్సిపాలిటీకి చెందిన సురేందర్ తనకు ఇంటి అద్దె మూడు సంవత్సరాల అద్దె దాదాపు మూడు లక్షలు రావాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయ పని వేలల్లో తాళం వేసి పెట్రోల్ బాటిల్ తో నిరసన తెలిపాడు. దయ్యం ఎంపీడీవో కార్యాలయానికి అధికారులు రాగా ఆ ఇంటికి తాళం వేసి ఉండడంతో అధికారులు బయటనే ఉండిపోయారు. ఇంటి ఓనర్ సురేందర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రతినెల జీతాలు వేళల్లో లక్షల్లో తీసుకునే అధికారులు తమ ఇంటి అద్దె విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత 15 రోజుల క్రితం ఐదు నెలల చెక్కు ఇచ్చారని అది ఎస్ టి ఓ ఆఫీసులో ముందుకు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దె ఇవ్వకుంటే తన కుటుంబమంతా కార్యాలయం ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించాడు. దీంతో ఎంపీడీవో శ్రీనివాసులు సురేందర్ తో చర్చలు జరిపారు. డిసెంబర్ 5వ తేదీన తప్పక అది చెల్లిస్తామని హామీతో సురేందర్ శాంతించి కార్యాలయ తలుపులను తెరిచాడు.

## గ్రామ పంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 20 లక్షల రూపాయల నిధులు నూతన పంచాయతీ భవనానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ గ్రామ రైతులకు 436 మందికి 3కోట్ల 23 లక్షల రుణమాఫీ చేసామన్నారు. ఇంకా కొన్ని టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉంది అన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామంలో ఎంజి ఎన్ ఆర్ఇ జి ఎస్ నిధులతో సిసి రోడ్లకు నిధులు కేటాయించామన్నారు. గ్రామ ప్రజలు పలు సమస్యల మీద ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేయడంతో వాటిని పరిశీలించి త్వరితగరితన పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, హసన్పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొర్నగూడెం ఆశ్రమ పాఠశాలలో
# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



రాజవొమ్మంగి, నవంబర్ 26 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్ బాబు మాట్లాడుతూ తొలిత భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26 న అమలు చేసారని,1950 జనవరి 26 న ఆమోదం పొందిందని,కుల మత వర్ణ వివక్ష లేకుండా అందరికీ సమానంగా ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించారని,ప్రతి ఒక్కరూ రాజ్యాంగ నియమ నిబంధనలు పాటించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు వ్యాసరచనలు,డ్రాయింగ్, వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో బొడారపు కృష్ణ,దుంపవర ప్రసాద్,కోటేశ్వరరావు,గంగన్న దొర,విజయబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మరాజు,రాజుబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల
# స్టాండింగ్ కౌన్సిల్ గా రవికుమార్ ఎంపిక



రేపల్లె నవంబర్ 26 జనం రిపోర్టర్ : ప్రముఖ హైకోర్టు న్యాయవాది, రేపల్లె వాస్తవ్యులు శ్రీ పోనకంపల్లి రవికుమార్ ను హైకోర్టు నందు ప్రభుత్వ రెసిడెన్సియల్ స్కూల్స్ కి స్టాండింగ్ కౌన్సిల్ గా నియమితులైయినట్లు రవి కుమార్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తనని నియమించిన హైకోర్టు అడ్వకేట్ జనరల్ శ్రీ దమ్మాలపాటి శ్రీనివాస్ కి ధన్యవాదములు తెలిపారు తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిబంధనల ప్రకారం అమలయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు విద్య వ్యాప్తికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు మరియు తన నియామకానికి సహకరించిన ప్రముఖ హైకోర్టు సీనియర్ న్యాయవాది గింజుపల్లి సుబ్బారావుకి మరియు హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలియచేసారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము తీయకుండా చేయకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు

# ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ ఈకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఎ ఐ ఐ ఈ ఎ ఇచ్చిన పిలుపుకు ఎల్ఐసి ఉద్యోగస్తుల సంఘీభావం




అమరచింత (గద్వాల) నవంబర్ 26 జనం రిపోర్టర్: ఎ ఐ ఐ ఈ ఎ ఇచ్చిన పిలుపుమేరకు ,దేశంలోని ప్రధాన కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా నిర్వహిస్తున్న ర్యాలీలు సమ్మెలకు సంఘీభావం తెలపడం కోసం మంగళవారం ఎల్ఐసి కార్యాలయంలో భోజన విరామ సమయంలో ఎల్ఐసి ఎల్ఐసి ఉద్యోగస్తులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగస్తులు రంగారావు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన మూడు వ్యవసాయ రైతు చట్టాల కు వ్యతిరేకంగా 26 నవంబర్ 2020లో ప్రారంభమైన నిరసనలు దాదాపుగా సంవత్సరానికి పైగా ఢిల్లీలో లక్షలాదిమందితో ధర్నా చేయడం జరిగింది. అంతేకాకుండా వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ఆ పోరాట ఫలితంగానే ప్రభుత్వము వెనక్కి తగ్గి మూడు రైతు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా 26 నవంబర్ 2020 న సార్వత్రిక సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మెలో అన్ని ప్రధాన కార్మిక సంఘాలు మరియు వ్యవసాయ రంగానికి సంబంధించిన సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమ్మె ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక వ్యవసాయ వ్యవసాయదారుల వ్యతిరేక విధానాలకు ఈ సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సమ్మె యొక్క ప్రధానమైన డిమాండ్స్ ధరల పెరుగుదలను అరికట్టాలని, వ్యవసాయదారులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను బలపరచాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకించాలని కార్మికులకుకనీస వేతనం 26 వేలు ఉండాలనినాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ ఈ సమ్మె దేశవ్యాప్తంగా జరిగింది. ఈ రెండు సంఘటనలు జరిగి ఈరోజుకు నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు వ్యవసాయ సంఘాలు ధర్నాలు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నిర్వహిస్తున్న సమ్మెలో పైన చెప్పిన ప్రధానమైన డిమాండ్ తో పాటు కనీస పింఛన్ రూ, 10000 ఉండాలని ఉద్యోగులందరికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సి పి ఎస్) కాకుండా ఓల్డ్ పెన్షన్ స్కీం వర్తింపజేయాలని అందరికీ విద్య వైద్యము కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక , కర్షక వ్యతిరేక విధానాలకు మనము పోరాడాల్సిన అవసరం ప్రతి ఒక్క భారత పౌరుడిపై ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. .

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా
# భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



ఏలూరు /నవంబర్ 26(జనం రిపోర్టర్): ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతావనిలో భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడడంలో రాజ్యాంగమే కీలక పాత్ర పోషిస్తుందని అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని ఎంపీ పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఫర్ చిల్డ్రన్' పేరుతో ప్రత్యేకంగా ఒక పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించి విద్యార్థులకు అందించబోతుందని ఎంపీ తెలిపారు. ప్రాథమిక హక్కులు, ఇతర అంశాల గురించి విద్యార్థి దశ నుండే సులభంగా అర్థం అయ్యేలా చెయ్యడమే ఈ పుస్తకం లక్ష్యం అని ఎంపీ పేర్కొన్నారు.



కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, గొల్ల బాబ్జి, సింగవరపు ప్రేమ్ కుమార్, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు నియోజకవర్గం లో రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి



ఘనపూర్ /నవంబర్ 26(జనం రిపోర్టర్): ఘనపూర్ మండలంలో - వెల్తుర్ల పల్లి క్రాస్ నుండి గుర్రం పేట వరకు 15 కోట్ల రుపాయాలతో నిర్మించనున్న బి.టి రోడ్డు, హై లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు,

- ములుగు,భూపాలపల్లి నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళు
- రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క

గణపురం మండలకేంద్రంలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి కష్టపడుతున్న వ్యక్తి గండ్ర సత్యనారాయణ రావు అని పేర్కొన్నారు. శాసనసభ్యుని తపనంత అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజానాయకుడు సత్యనారాయణ రావు అని కొనియాడారు. ఈ రోజు రాజ్యాంగం ఏర్పాటు జరిగిన 75 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ శుభ సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం లేకుంటే భారతీయులకు ఎవరికి ప్రశ్నించే, జీవించే అందరూ సమానమనే హక్కులు లేకుండా పోయేవని తెలిపారు. మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందిస్తే దాన్ని ఆమోదించినటువంటి మహనీయుడు నెహ్రూ అని అన్నారు. నెహ్రూ కుటుంబం పేదలకు భూములు పంచాలి, సమానత్వం ఇవ్వాలి, రిజర్వేషన్స్ అమలు, అభివృద్ధి చేయాలని తపన బడిన కుటుంబం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి వడ్డీ లేకుండా మహిళా సంఘాలకి రుణాలు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200లోపు యూనిట్లు ఉచిత కరెంటు, పరిశ్రమలు ఏర్పాటు, యినిఫామ్స్ కుట్టే పనులు, మహిళా క్యాంటీన్లు, మహిళలకు పౌల్ట్రీ ఫామ్స్, గేదెలు పెంపకం వంటి వ్యాపారాలు చేసేందుకు 19 రకాల వ్యాపారాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంబ సంతోషంగా ఉంటుందని... ఆ కుటుంబం సంతోషంగా ఉంటే ... ఆ ఊరు ఆ ప్రాంతం సంతోషంగా ఉంటుందని కాబట్టే ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. డా. బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ఏ సమాజం అయితే మహిళల అభివృద్ధి పథంలో ముందుతుంటారో ఆ సమాజం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9వ తేదీన నుండి మహిళలు హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం సంవత్సరంలోపే 53 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పిల్లలకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రైతులకు రుణమాఫీ చేయలేదని కానీ 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. 2.లక్ష లకు పైబడిన మిగిలిన రుణాలను కూడా లెక్కలు వేయడం జరిగిందని దాదాపు 10 వేల కోట్లు ఖర్చుతోందని అంచనా వేసినట్లు తెలిపారు. ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు, పేదింటి బిడ్డలు మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని అట్ట పథకాన్ని చూసి ఓర్వలేక పోతున్నారని తెలిపారు. పేదలకు లాభం జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంటే ఓర్వ లేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ కమిటీలు వేసి ఇల్లు లేని వారిని నిరుపేదలను గుర్తిస్తున్నామని, మొదటి ప్రాధాన్యతగా వారికి ఇండ్లు ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత మోడల్ పాఠశాలలు నిర్మించనున్నామని అన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు కోట్ల రూపాయలు వడ్డీ కడుతూనే ప్రజలకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టినందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గుర్రంపేట వెళ్లాలంటే రోడ్డు దాటలేక చాలా ఇబ్బందులు పడేవాళ్ళమని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కృషితో 15 కోట్ల రూపాయలు మంజూరు చేసామని నేడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గణపురం నుండి గుర్రంపేట, చెల్పూర్ వరకు రెండు వరసలు రహదారిగా అభివృద్ధి చేస్తామని చర్యలు తెలిపారు. గణపురం మండలంలో మహిళాశక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. సత్యనారాయణరావు తో కలిసి తప్పక ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాలను ఒకే నియోజకవర్గంగా భావించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రాంతాన్ని తీసుకొచ్చి అన్ని సమస్యలు సాధనకు కృషి చేస్తామని అన్నారు. అప్పుడు ఇప్పుడు కూడా ప్రజల పక్షానే ఉంటూ ప్రజల కష్టాలను పంచుకుంటామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో గల్లి గల్లి తిరుగుతూ ప్రజల కష్టాలు, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. సత్యనారాయణరావు నేను ఇద్దరం కలిసి ఈ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మేము ప్రజా సేవకులమని, ప్రజల కష్టాలు, సమస్యలు తీర్చడమే ధ్యేయంగా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నామని అన్నారు. అభివృద్ధిలో పాటు పేద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల వాగ్దానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లిలో ప్రజలు కల్పించిన అవకాశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతన్నలు నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిష్పక్షపాతంగా, నిజాయితీగా, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పనిచేస్తూ మీకు సేవకులుగా ఉన్నామని స్పష్టం చేశారు తెలిపారు. తల్లిదండ్రులు తనకు జన్మనిస్తే ... రాజకీయంగా మండల ప్రజలు నాకు జన్మనిచ్చారని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవ సభకు మంత్రి సీతక్క విచ్చేసారని అభినందించారు. మహిళలకు ఉచిత బస్సు, 200 లోపు యూనిట్లు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం పెంపు, పేదలందరికీ ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. 4.50. లక్షలు ఇల్లు కట్టించే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలందరికీ ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో ఇండ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టించి తీరుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిందని అట్టి అప్పులకు నెలకు 63 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, ఆర్థికంగా ఎన్ని ఎదురైనప్పటికీ ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి మీకు సేవ చేసే కార్యక్రమాలను, అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు సహకారంతో కోటగుళ్ళు, పాండవుల గుట్ట, బుగులోని వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధితో పాటు గణపురం రిజర్వాయర్ ను టూరిజం హబ్ గా తయారు చేసేందుకు ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. రేణుక ఎల్లమ్మ దేవాలయానికి 50 లక్షల రూపాయలతో ఈరోజు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో మెడికల్ కాలేజీకి భవనం తప్ప రహదారి సౌకర్యం లేదని గత పాలకుల హడావుడిగా ప్రారంభించి సౌకర్యాలు కల్పన లేకుండా వదిలేసారని విద్యార్థులు కళాశాలకు వెళ్ళడానికి బస్సు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాకు 203 వైద్య సిబ్బంది పోస్టులు అదనంగా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత పేదలు వైద్య సేవలకు వరంగల్, హైదరాబాదు వెళ్లకుండా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. 1.10 కోట్లతో సిటీ స్కానింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పనకు గాంధీనగర్ గుట్ట వద్ద 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పాలకులు 170 ఎకరాలు తమ స్వార్థం కొరకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే తాను తిరిగి భూమిని వెనక్కు తీసుకొని 60 ఎకరాలలో ఇండస్ట్రియల్ పార్క్, 40 ఎకరాల్లో పేదలు చదువుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 146 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సంవత్సరంలోపు అట్టి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఘోరి కొత్తపల్లి, టేకుమట్ల మండలాల్లో తహసీల్దార్, ఎంపీడీవో భవన నిర్మాణానికి 6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గొడవటంచ దేవాలయం అభివృద్ధికి 12.20 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. దేవాలయం వరకు 50 కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణానికి నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు. బుగులోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 1.50 కోట్లు రూపాయలతో అటవీశాఖ ద్వారా మెట్లు వెడల్పు చేసేందుకు మంజూరు చేశామని తెలిపారు. గత సంవత్సరం మోరంచపల్లి వద్ద వరదలకు 6 గురు మనుషులు, వేయి విద్యుత్ స్తంభాలు, 11 వందలు మూగజీవులు చనిపోయి 40 ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అప్పటి. ప్రభుత్వం ఒక్క పైసా కూడా సాయం చేయలేదని, కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి సీతక్క సహకారంతో 50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మరో 46 కోట్లు మంజూరు కావాల్సి ఉందని ఆర్థిక శాఖలో పెండింగు ఉందని మంజూరు చేపించి పనులు చేపిస్తామని తెలిపారు. చనిపోయిన వ్యక్తులకు, అలాగే గేదెలకు ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. 124 చెరువులు తెగిపోతే చెరువులలో నీరు ఆపలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని, కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధర్మారావుపేట తదితర 124 చెరువులను పునరుద్ధరణ పనులు చేపట్టి ఈ కాలంలో పంట సాగుకు అవకాశాలు కల్పించమని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో మీ సేవకుడిగా మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తానని తెలిపారు. భూపాలపల్లిలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. గణపురం మండలానికి మండల సమాఖ్య భవనం భేస్మెంట్ స్థాయిలో ఉందని కోటి రూపాయలు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచ్చే నెల 9వ తేదీ వరకు ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజాపాలన ప్రజా విజయోత్సవ... కళా యాత్ర కార్యక్రమాలు జరువుతున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజల యొక్క సమస్యలకు జాబుదారితనంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరాగాంధీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం రెండు ర సార్లు వచ్చినా తృణపాయంగా రాహుల్ గాంధీ వదిలేశారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు మనందరం కష్టపడాలని సూచించారు. అబద్దాలు మొట్టమొదటిగా కెసిఆర్ కుటుంబంలోనే పుట్టాయని కేటీఆర్, హరీష్ రావు ఎం చేశారని ధర్నా చేస్తున్నారని, ధర్నాలు చేసేటువంటి హక్కు వాళ్లకు ఆయన ప్రశ్నించారు. పేదవాళ్ళ కష్టాలు తీర్చడమే తన వృత్తి అని ఈ నియోజకవర్గ సమస్యలు తీర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ ప్రాంత ఇలవేలుపు అయిన కొడవటంచ లక్ష్మి మరసింహా స్వామి మీద ప్రమాణం చేశారు. ప్రజల అభివృద్ధిలో జవాబుదారిగా ఉంటామని... ఈ ప్రభుత్వానికి మీ ఆశీర్వాదాలు మీ దీవెనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేపించారు. అంతకుముందు వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ నుండి గుర్రంపేట (వయా కొండాపూర్) వరకు 15 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయం జరిగిన కార్మికుడికి న్యాయం చేసిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్26: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో షాపూర్ నగర్ ఇండస్ట్రీ ఏరియా "ప్లైవుడ్ సప్లయర్స్ షాప్" లో కార్మికుడు యాదగిరి గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుం ది... పని చేస్తుండగా కార్మికుడు యాదగిరికి చేతి రెండు వేలుకు గాయం కావడంతో ప్లైవుడ్స్ సప్లయర్స్ యజమాన్యం హాస్పిటల్ కి తీసుకువెళ్లిన అక్కడ వైద్యం కూడా చెప్పేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది... ఆ తర్వాత కార్మికునికి నష్ట పరిహారం అవి ఏవి ఇవ్వకుండా "ప్లైవుడ్ సప్లయర్స్" ఓనర్ అబ్దుల్ గఫర్ ఖాన్ నిర్లక్ష్యం చేస్తూ పంపించేవారు, ఎవరికి చెప్పినా ఎవరు ఏమి చేయలేరు అని యాదగిరి ని ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ మాట్లాడేవారు...యాదగిరి అనే కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికుడు యాదగిరి కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ప్లై వుడ్ సప్లర్" ఓనర్ అబ్దుల్ గఫర్ ఖాన్ దగ్గరికి వెళ్లి మాట్లాడి కార్మికునికి రావలసిన నష్ట పరిహారం, అలాగే వైద్య ఖర్చులు గురించి పలుమార్లు చర్చించి, కార్మికుడు యాదగిరి కి, 45,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు యాదగిరి మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి నా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## తహసిల్దార్ కార్యాలయంలో రాజ్యాంగం ఆమోద దినోత్సవం.



పొన్నూరు నవంబర్ 26. జనం రిపోర్టర్: 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రాజా రమేష్ , కార్యాలయ సిబ్బంది భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రాజా రమేష్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా భారత దేశంలో ప్రజాస్వామ్యం విరజిల్లుతుందంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలలో కొనియాడబడుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ప్రభుత్వం ఊరు ఊరు కళాబృందాలతో ప్రచారం చేస్తున్నా పథకాలపై చర్చకు మంత్రి సిద్ధమా .. డా జాడి రామరాజు నేత



/నవంబర్ 26(జనం రిపోర్టర్): కన్నాయిగూడెం మండలం కాంతానపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బీజేపీ భూత్ అధ్యక్షులు దబ్బాకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మరియు గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షులు కన్నాయిగూడెం మండలంబీజేపీ ఎన్నికల ఇంచార్జి పాల్గొన్నారు భూత్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ సమావేశం ను ఉద్దేశించి బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో కళాబృందళతో గ్రామ గ్రామన 500రూపాయలు కు గ్యాస్ ఇస్తున్నారా అత్తకు 4000వేలు కోడలు కు 2500వందలు రైతు భరోసా 15000వేలు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినట్టు ప్రచారం చేస్తూ ప్రజాధనం వృధా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా అరుగ్యారంటీపై చర్చకు ప్రభుత్వఅధికారులు సిద్ధమా లేక షోషల్ మీడియా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షమా శాఖమంత్రి సిద్ధమా అన్నారు అదేవిదంగా ప్రజాపాలన పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం చెయ్యకుండా కాంతానపల్లి రోడ్డు కు నిధులు మంజూరు చేసి ఆదివాసీ బహుజన వర్గాల చిరుకలా సమస్య పరిస్కారం చేస్తే బాగుండేదాని బీజేపీ దళిత మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు ఇప్పటికైనా ఆదివాసీ దళిత బహుజన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నా సంక్షమా పథకాలు ప్రతి నిరుపేదలకు అందాలంటే స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెల్పించాలని అన్నారు ఈ సమావేశం లో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ బీజేవైఎం మండల అధ్యక్షులు జనగాం ఆనంద్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి చక్రి రామేళ్ల కృష్ణ బాబు రామేళ్ల నార్సింగా రావు బాబు పవన్ చిరంజీవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మత్స్య కారులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

/నవంబర్ 26(జనం రిపోర్టర్): మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కి లి గడ్డ శ్రీనివాసరాజు అన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిందన్నారు.దేశ భద్రతలో మత్స్య కారులు జీతాలు లేని సైనికుల వలె పని చేస్తున్నారన్న సదుద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టినట్లు చెప్పారు.ఫిబ్రవరి మాసంలో జరిగిన భారత వికసిత యాత్రలో బాపట్ల జిల్లా లో 2 వేల కేసీసీ అప్లికేషన్లలు వికసిత యాత్రలో స్వీకరించాము. ఈ దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. 9 నెలలు కాలం గడుస్తున్నా దీనిపై ఎటువంటి పురోగతి లేదు. మత్స్య సంపద యోజన పథకం కేంద్ర ప్రభుత్వ పథకం అవటం వలన రాష్ట్ర ప్రభుత్వాలు దీని పై తగినంత శ్రద్ధ చూపించకపోవడం వలన నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించిన శాఖలలో కేంద్ర ప్రభుత్వం యొక్క నిఘా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. దీనిపై కేంద్ర ప్రభుత్వం నమ్మకం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ధోరణి అవలంబిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సుమారు 930 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాల్లో లక్షల మంది మత్స్యకారులు జీవిస్తున్నారు. దీనిలో ఎంతోమందికి కేసిసి కార్డులు లేవు. అలాగే మత్స్యకార వర్గాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన లేకపోవడం వలన వీరు అనేక పథకాలకు దూరంగా ఉంటున్నారు. మత్స్యకార వర్గాల ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో మత్స్యకారులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేకపోవడం వలన వీరికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. భారత వికసిత యాత్రలో ప్రభుత్వానికి అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

## జిల్లా మైనారిటిల సంక్షేమ శాఖ వికారాబాద్ వివిధ రంగాలలలో విశేష సేవలు అందిస్తున్న క్రిష్టియన్ వ్యక్తులు మరియు సంస్థల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

**తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడు క్రిస్మస్ వేడుకల కార్యక్రమములో ఎంపిక చేయబడిన అర్హులయిన క్రైస్తవ అభ్యర్థులు/ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వముచే గౌరవ సత్కారము పొందుట కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కే.హన్మంత్ రావు తెలియజేశారు..!!**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (జనం రిపోర్టర్): సామాజిక సేవారంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, మరియు క్రీడా రంగాలలో 10 సంవత్సరముల పైబడి విశేషమయిన సేవలు అందించిన క్రైస్తవులు మరియు విద్య, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరములు పైగా సేవ చేస్తూ ఉన్నటువంటి క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం అందుకొనుటకు అర్హులు. ధరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు / సంస్థలు తమ ధరఖాస్తులను నిర్ణీత నమూనాలో సంబందిత జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గారికి తేదీ: 23-11-2024 నుండి 05-12-2024 లోగా తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం,%×ఞూజ% వికారాబాద్ రూం నంబర్ ఎస్ %-% 17 నందు అందచేయవలెను. నామినేషన్లు అంతర్జాలము నందు గాని లేదా జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము వికారాబాద్ నందు గాని పొందవచ్చును. మరిన్ని వివరాలకు 040-23391067 ఈ నెంబర్ నందు చంపించగలరు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం నవంబర్26 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండల కేంద్రంలోని సుధాన్ పల్లి గ్రామంలో ఆంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 12లక్షల రూపాయల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి, ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్



నాగరాజు శంకు స్థాపన చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.అంగన్వాడి పిల్లలకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం, గ్రామంలోని 222 మంది రైతులకు కోటి నలభై లక్షల రుణమాఫీ చేశారని, టెక్నికల్ సమస్యలతో రుణమాఫీ కానీ వారికి కోసం ప్రభుత్వం రుణమాఫీ చేయడానికి కట్టుబడి ఉందని అన్నారు. గ్రామంలో ఇతర సమస్యలను పూర్తి చేస్తానని, గ్రామ రైతుల కోసం కెనాల్ కాలువ శుభ్రం చేయించి అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్, జిపి సెక్రెటరీ ప్రభావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ సర్పంచ్ పెసరు శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు రాజు, కొడెపాక నరేష్,ఆళ్ల దేవేందర్, కొడపాక రాజరత్నం, ఆకారపు దుర్గయ్య, ఆకారపు లింగస్వామి యూత్ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మెప్మా, గురుకుల పాఠశాల విద్యార్థులు,సెర్ఫ్ మహిళా సంఘాల సభ్యులచే రంగోలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది







వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 25 (జనం రిపోర్టర్ ): వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందులో భాగంగా మహిళలు వేసిన ముగ్గులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించి, వారిని అభినందించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, స్వీప్ నోడల్ అధికారి సత్తార్ , డి ఆర్ డి ఓ శ్రీనివాస్, మెప్మా పిడి రవికుమార్, డీఈఓ రేణుకా దేవి, డిపిఓ జయసుధ, డీఎస్పీ డివో మల్లేశం, ఆర్డిఓ వాసు చంద్ర లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలో కరీంనగర్ ఉద్యమకారులు కదలిరండి

హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్: తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రకు వర్ధన్నపేట నియోజకవర్గ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా కదలి రావాలని నియోజవర్గ( పి యు ఎఫ్ ) అధ్యక్షులు చిలువేరు రమేష్ పిలునిచ్చారు బుధవారం 27.ఉదయం 11గంటలకు కరీంనగర్ అమరవీరుల స్థూపం నుండి పాదయాత్ర ప్రారంభమై 28 రోజు వేములవాడ రాజన్న సన్నిధికి సాయంత్రం 3 గంటలవరకు చేరును కాబట్టి నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యమకారులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చెయ్యాలి.ఎవ్వరినో గద్దెనెక్కియ్యడానికి కాదు.మలిదశ తెలంగాణ ఉద్యమం 2001నుండి పోరాడి సాదించుకున్న తెలంగాణలో ఏ ఒక్క ఉద్యమకారునికి గుర్తింపు రాలేదు కాబట్టే .ఉద్యమకారుల ఫోరం డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతుంది అడుగులో అడుగై పాదయాత్రలో ముందుకు సాగుదాం. ఒక్క సంకల్ప దీక్ష పూని కరీంనగర్ జిల్లా (టీయూఎఫ్) అధ్యక్షులు కనకం కుమారస్వామి ఈ పాదయాత్ర చేపట్టారు వెన్నుదన్నుగా నిలిచి మన హక్కులను నెరవేర్చుకుందాం.డిసెంబర్ 9 న సోనియా గాంధీ జన్మదినం రోజున ఉద్యమకారుల గురించి మంత్రి వర్గం తో చర్చించి మేనిఫెస్టో లో పెట్టిన విధముగా ఉద్యమకారులను గుర్తించడానికి ఒక్క కమిటీ ఏర్పాటు చేసే విధముగా పిలుపునివ్వలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుచున్నం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాషాబోయిన రవీందర్ యాదవ్.హసన్ పర్తి మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్.బాబు నాగరాజ్.మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లి జిల్లా సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి కొండా సురేఖ....

**జననీరాజనాల నడుమ ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగిన మంత్రి...**

రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా సబ్బితం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ నేడు సందర్శించారు. దేవాలయ సందర్శనకు వచ్చిన మంత్రి సురేఖ కి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రంగాపూర్ గ్రామం వద్ద ఘనస్వాగతం పలికారు. కళాకారుల కోలాటాల మధ్య రంగాపూర్ నుండి సబ్బితం తీసిన ర్యాలీలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. జననీరాజనాల నడుమ మంత్రి కొండా సురేఖ ప్రజలకు అడుగడుగునా అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. దేవాలయానికి చేరుకున్న మంత్రి కి ఆలయ నిర్వాహకులు, పండితులు



వేదమంత్రాల నడుమ పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ సీతారామచంద్రులు, ఆంజనేయ స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



అనంతరం దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి రూ. 50 లక్షలతో దేవాలయాభివృద్ధికి చేపట్టనున్న పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఈ రోజు సబ్బితంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయాభివృద్ధికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్నిచ్చిందని మంత్రి అన్నారు. దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల నుండి 50 లక్షల రుపాయలను దేవాలయాభివృద్ధికి వెచ్చిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి వున్న ప్రాశస్త్యం దృష్ట్యా దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఓదెల మల్లిఖార్జునస్వామి దేవాలయానికి అనుబంధ ఆలయంగా, దేవాదాయ శాఖ నుండి ప్రతి నెల ఇరవై వేల రూపాయలను శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాయలయానికి మంజూరు చేస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ధూప దీప నైవేద్యం పథకాన్ని దేవాలయానికి వర్తింపజేస్తామని ప్రకటించారు. గ్రామస్తులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం పట్ల మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 260 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం సాయం అందుతున్నట్లు



మంత్రి తెలిపారు. అర్హత వున్న దేవాలయాలను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుంటామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. భక్తులకు సాంత్వన చేకూర్చే దిశగా దేవాలయాను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం ఆడంబరాలకు పోయిందే తప్ప భక్తుల కనీస సౌకర్యాలను పట్టించుకోలేదని మంత్రి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల్లో భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేసిందని అన్నారు. యాదాద్రి, వేములవాడ, భద్రాచలం దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో కనీస సౌకర్యాలను బాగా అభివృద్ధి చేసినట్లు మంత్రి సురేఖ తెలిపారు. యాదాద్రి దేవాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడంతో పాటు, వేములవాడ దేవాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం పనులు త్వరలో చేపడతామని మంత్రి సురేఖ తెలిపారు. దేవాలయాలకు సంబంధించిన నిధులు, ఆలయ భూముల రక్షణకు కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, కలెక్టర్ శ్రీహర్ష, ఆలయ ఛైర్మన్ మందల సుభాషిణి రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (జనం రిపోర్టర్): మంగళవారం భారత రాజ్యాంగము దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహన్ కార్యక్రమంలో బాగంగా పట్టణం లో ఎన్నె పల్లి చౌరస్తా నుండి ఎన్ టి ఆర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో బాగంగా ఓటరు అవగానః కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని, అయుదాన్ని మన చేతుల్లో తీసుకోవాలంటే తప్పని సరిగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఏం ఆర్ ఓ , బి ఎల్ ఓ ల దగ్గర, ఆన్లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో గాని , పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు , అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఓటు అమూల్యమైనదని,18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ



యువకులు ఓటు హక్కు పై అవగాహనా కలిపించుకొని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. 'భారతదేశ ప్రజలమైన మేము దేశ సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగా నెలకొల్పుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ, న్యాయమును, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన - వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని' ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్ , డి ఎస్ పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు , వివిధ శాఖల ఉద్యోగులు , అన్ని కళాశాల ల , విద్యార్థులు , పాల్గొన్నారు.

## కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ:1,30,38,600/- విలువ గల 521.544 కిలోల గంజాయి దహనం....

పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...



రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్): రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా,2021 సంవత్సరం నుండి వివిధ పోలీసు స్టేషన్ లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుండి సీజ్ చేసిన ప్రభుత్వ నిషేధిత గంజాయి 521.544 కిలోలను, యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని యఫ్.యస్.ఎల్. కొరకు శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 26నవంబర్ -2024 నాడు కరీంనగర్ జిల్లా మానకొండూర్ వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ, దహనం చేయడం జరిగిందని, దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు 1,30,38,600/- రూపాయలు ఉంటుందని, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు.. కమీషనరేట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ సీపీ , కమిటీ సభ్యులైన సి. రాజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామగుండం, గోదావరిఖని ఎసిపి ఎం .రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ జి. సతీష్ , మల్లేష్ అడ్మిన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు ( %చీఞూ% )యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పలు పోలీస్ స్టేషన్లలో నమోదు చేయనడిన కేసులలో నిల్వ ఉన్న



గంజాయిని, ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు దురుద్దేశ్యంతో అక్రమార్జనలో భాగంగా అక్రమ గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ, మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా, చట్టపరమైన కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ కు కూడా అమలు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్.డిసిపి అడ్మిన్ సి.రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, జైపూర్ ఎసిపి ఎ.వెంకటేశ్వర్లు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఏ.ఆర్ ఏసిపి సుందర్రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ ఐ లు దామోదర్ మల్లేశం లు పాల్గొన్నారు.

## సంగం డెయిరీ లో నేషనల్ మిల్క్ డే..



పొన్నూరు నవంబర్ 26 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామం సంగం డెయిరీ లో మంగళవారం నేషనల్ మిల్క్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ ఉద్యోగులు ఉద్యోగులు పాల్గొని క్షీర విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ పాడి పరిశ్రమ కృత్రిమ మేధా,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పై పలు అంశాలను వివరించారు. సంగం డెయిరీ డాక్టర్ వర్గీస్ కురియన్ గతంలో సందర్శించి కొనియాడాలని సంగం డెయిరీ అభివృద్ధికి దోహదం పడ్డారని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ పెద్ది సాంబశివరావు మాట్లాడుతూ చిన్న, సన్న కారు రైతుల పాడి పశువుల పోషణకు పరిశ్రమ స్థాయికి తీసుకు వెళ్ళన ఘనత డాక్టర్ వర్గీస్ కురియన్ దేనని కొనియాడారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ సంగం డెయిరీ లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించి పాడి ఉత్పత్తులకు నేరుగా చెల్లింపులు చేరాలని ఉద్దేశం చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సంకల్పమని ఆయన అన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ పాల సేకరణ కోస్తా ఆంధ్ర తెలంగాణ పాతూరి ఆదినారాయణ, పలువురు సంగం డెయిరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సి.ఎస్.పి లో వేసిన వాల్ పోస్టర్ లో ఏఐటియుసి పై ఆరోపణలు చేసిన వారు బహిరంగ చర్చకు రానందున కార్మికుల కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్.

**ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్...**




రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్): సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ సి.ఎస్.పి లో గత కొద్ది రోజుల క్రితం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటి నాయకుల పై ఆరోపణలు చేస్తూ, కార్మికుల పేరు తో వేసిన వాల్ పోస్టర్ పై నవంబర్ 26 లోపు చేసిన ఆరోపణలను నిరుపించాలని, బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కమిటి పేరు తో వేసిన వాల్ పోస్టర్ పై ఇంత వరకు ఏఐటియుసి పై చేసిన ఆరోపణలను నిరూపించనందున వారు కార్మికుల కు, ఏఐటియుసి కి క్షమాపణలు చెప్పాలని, గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సి.ఎస్.పి వన్ లో వేసిన వాల్ పోస్టర్ లో పేర్కొన్న ఆరోపణలు ఖండిస్తూ ఆయన కార్మకుల నుద్దేశించి మాట్లాడుతూ... వాల్ పోస్టర్ లో పేర్కొన్న అంశాలు అసత్యమని, ఏదైనా కార్మికుల సమస్య ఉంటే గుర్తింపు సంఘం నాయకుల దృష్టికి గాని, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసుకోవాలని, కేవలం నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బాధ్యత గల నాయకులను, అధికారులను వాల్ పోస్టర్ ద్వారా బద్నాం చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. వాల్ పోస్టర్ లో పేర్కొన్న ఆరోపణలు నిరూపించని వారు కార్మికులకు, ఏఐటియుసి కి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మికుల సమక్షంలో ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, బ్రాంచి నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, సోహెల్, డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేశ్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు బుడిమె సమ్మయ్య, జానీ మియా, కొత్వాల్ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రావుల పోశాలు, టి. వెంకట స్వామి, మద్దికుంట తిరుపతి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళ ఫిర్యాదు పై నిర్లక్ష్యం వహిస్తున్న ఎస్ఐ

**భట్టిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్, శివయ్య పై పలు ప్రజా సంఘాలు ఆగ్రహం...**

రేపల్లె నవంబర్ 26 జనం రిపోర్టర్ : గిరిజన ఎక్సమహిళ నంబూరు అంజమ్మ ఫిర్యాదు పై నిర్లక్ష్యం వహించటం సరికాదు అని ప్రముఖ న్యాయవాది మునుపల్లె సుబ్బయ్య అన్నారు. మంగళవారం గిరిజన మహిళకు జరిగిన నిర్లక్ష్యం పై స్పందిస్తూ రేపల్లె తాలూకా నందు ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నంబూరు అంజమ్మ భట్టిప్రోలు రైలుపేట ఎస్టి కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటూ జీవనోపాధి నిమిత్తం నాటు కోళ్లను పెంచుతూ వాటి మీద వచ్చే దాయంతో జీవనం కొనసాగిస్తూ ఉంటారు. ఒక రోజున చిన్నా అనే వ్యక్తితో మరో వ్యక్తి కలిసి వచ్చి కోడి ని కొనుక్కు వెళ్లి మరలా వాటిని నెల రోజులకు తీసుకువచ్చి మమ్మలను మోసం చేసినావు అని సదరు వృద్ధురాలను నాన్న బూతులు తిట్టి భయభ్రాంతులకు గురిచేసి ఆమెను కొట్టి ఇంటి దగ్గర ఉన్న మరో పుంజును కూడా తీసుకొని వెళ్ళినారు. సంబంధిత సమస్యపై భట్టిప్రోలు సబ్ ఇన్స్పెక్టర్ శివయ్య ని ఆశ్రయించగా యస్ ఐ నామమాత్రంగా విచారించారని బాధితురాలకు న్యాయం చేయలేదని బాపట్ల జిల్లా గౌరవ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారిని ఆశ్రయించగా సంబంధిత మహిళ కేసును పున పరిశీలించాలని బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారనీ, ఎస్పీ ఆదేశాలను సైతం లెక్కచేయకుండా సంబంధిత కేసులో భట్టిప్రోలు ఎస్ఐ శివయ్య నిర్లక్ష్య ధోరణి వహించారని సదరు ఎస్ఐ శివాయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన మహిళ వృద్ధురాలైన నంబూరు అంజమ్మకు న్యాయం జరిగేల చూడాలని అలా జరగని పక్షంలో ఆమె కోసం పోరాటం ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. అనేక సంఘల నాయకుల ఆధ్వర్యంలో రేపల్లె డివిజన్ పరిధిలో తనకు న్యాయం చేయాలని తనను దూషించిన వారిపై కేసు నమోదు చేయాలని నిరసన సభ కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు. మరియు గిరిజన సంఘాల నాయకులు, బిజెపి సంఘ నాయకులు. బీఎస్పీ సంఘ నాయకులు. జై భీమ్ భారత్ పార్టీ నాయకులు .మరియు లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం....

### పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాపాడుకుందాం....

### ఏఐటీయుసి నాయకులు....




రామగుండం /నవంబర్ 26(జనం రిపోర్టర్): దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు, నిరసన వ్యక్తం చేయాలనీ,దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు లో బాగంగా,సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ లు పాల్గొని మాట్లాడుతూ.... కార్మిక వర్గం దేశానికి స్వాతంత్ర్యం రాకముందు ఏఐటియుసి ఆద్వర్యంలో అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఇట్టి చట్టాలను నాలుగు కోడు లుగా మార్చి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వారు ఆరోపించారు. ఇట్టి కార్మిక కోడులు పరిశ్రమల్లో యాజమాన్యాలు అమలు చేస్తే సంఘటిత, అసంఘటిత కార్మికులు తీవ్రంగా నష్టపోతారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా కొత్త లేబర్ కోడుల అమలు వల్ల కార్మికుల్లో అభద్రతా భావం పెరిగె ప్రమాదం ఉందని, ఇప్పటికే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య మరింత పెరిగె ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు పారిశ్రామిక వాడల్లో, పట్టణ ప్రాంతాల్లో శ్రామికులు ఎక్కువగా శ్రమ దోపిడికి గురవుతున్నారని, కొత్త లేబర్ కోడుల వల్ల చట్ట బద్ధమైన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఎనిమిది గంటల పని దినాలు దక్కవని వారు పేర్కొన్నారు. బిజేపి తీసి కొచ్చిన ఈ బిల్లు 2020 లోనే చట్టం గా రూపొందినప్పటికిని, దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అవి ఇంకా అమలు కాలేదని వారు పేర్కొన్నారు. ఐతే మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం కార్మిక కోడులను అమలు చేయాలన్న సంకల్పాన్ని పదేపదే గుర్తు చేస్తుందని వారు ఆరోపించారు. సింగరేణి లో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు చాలిచాలని వేతనాలతో కుటుంబాలను పోషించేందుకు అనేక అవస్తలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, సౌకర్యాలు కల్పించాలని, కార్మిక బీమా అమలు చేయాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్టు కార్మికుల కు ఇవ్వాలని తదితర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 28న. జరిగె స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నాయకులు సోహెల్, పర్లపెల్లి రామస్వామి, తాని రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లిలో నూతన పద్మశాలి సేవా సంఘం కమిటీకి సన్మానం

### - పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, నవంబర్ 26, జనం రిపోర్టర్ : జూలపల్లి గ్రామ నూతన పద్మశాలి సేవా సంఘం కమిటీని పద్మశాలి సేవా సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవగా పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి కమిటీని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ పద్మశాలి సేవా సంఘం సభ్యులకు గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో వారికి కమ్యూనిటీ భవనాన్ని నిర్మించామని ఇంకా భవిష్యత్తులో వారికి ఎలాంటి సమస్యలున్న పరిష్కరించడానికి అందుబాటులో ఉంటానని, వారికి ఎలాంటి ఆపద వచ్చిన వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటానని తెలియజేసారు. జూలపల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన అధ్యక్షులు మేరుగు రమేష్, ఉపాధ్యక్షులు కోడూరి రాజేశ్వర్, కొండ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్తయ్య, కోశాధికారి మెరుగు కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా సాంబారి ఆంజనేయులు, బైరి భూమయ్య కార్యనిర్వాహక కార్యదర్శిగా,కార్యవర్గ సభ్యులుగా బుదారపు వెంకటేశం, రుద్ర రాజేశం, వెంగళ వెంకటేశం, నాగుల వెంకటేశం, కోడూరి శ్రీనివాస్, దీకొండ సంతోష్, మహిళా అధ్యక్షురాలిగా కొండ విజయ మరియు పద్మశాలి సంఘం సభ్యులతోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జనగామ బిజేపి మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు..!

### కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి....




రామగుండం /నవంబర్ 26, జనం రిపోర్టర్: జనగామ మండలంలో ప్రజల ఆరోగ్యాన్ని ముందుంచుకుని, మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ప్రత్యేక ఉచిత వైద్య శిభిరాన్ని గోదావరిఖని జి.ఎం కాలనీ లో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య గ ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి హజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరియు సలహాలు అందించడం జరుగుతుందన్నారు..ఇందులో జనరల్ హెల్త్ చెకప్ ,బీపీ, షుగర్ ఈసీజీ, దిర్ఘ కాళికా వ్యాధులు వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, నిపునులైన వైద్యులచే సలహాలు సూచనలు అందించడం జరుగుతుందన్నారు.ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి, వారి ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం జరుగుతుంది. ఇది ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కలిగించడంలో మరియు వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గుండెబోయిన వెంకటయ్య, కొమురవెల్లి రాకేష్, కొమురవెల్లి విశ్వనాధ్సా,గర్ శివారెడ్డి, మనోహర్, కొమ్ము సంపత్, కొంద్రా సతీష్, కొంద్ర అశోక్, చిట్యాల వెంకటేష్, బైరి శ్రీధర్, వంశీ,సమ్మయ్య,మహిళలు అధిక సంఖ్యలో పాలొగొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



రాజవొమ్మంగి, నవంబర్ 26 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో తొలుత పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంఇఓ సత్యనారాయణ దొర ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమని ఇతర దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శమని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## చిరస్మరణీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: అంబటి



పొన్నూరు నవంబర్ 26. జనం రిపోర్టర్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 75వ భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పొన్నూరు వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జై భీమ్ సమూహం వారు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయులు బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు, మండల ఎంపీపీ భవనం పద్మలీల పాల్గొన్నారు.

## దర్భరేవు డ్రెయిన్ ప్రక్షాళన చేస్తాం...



మొగల్తూరు,నవంబరు26. జనం రిపోర్టర్: నరసాపురం-మొగల్తూరు మండలాల్లో ప్రవహించే దర్భరేవు డ్రెయిన్ ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి రైతాంగానికి సహకరిస్తామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మంగళవారం కొత్తకాయల తిప్ప వద్ద దర్భరేవు డ్రెయిన్ ను పరిశీలించి అధికారులు, రైతులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 15 కిలో మీటర్ల దూరం ప్రవహించే ఈడ్రెయివ్ ను ఆనుకుని 10వేల ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నారన్నారు. గత వైసీపీ పాలనలో ఈడ్రెయిన్ ప్రక్షాళన చేయకపోవడంతో తరచూ చేలు మునిగిపోవడంతో రైతులు కొన్ని సంవత్సరాలుగా సాగు విరామం చేశార న్నారు. కూటమి ప్రభుత్వంలో ఏఒక్క రైతుకు అన్యాయం జరగకుండా లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంబందింత జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు, మంత్రి నిమ్మల దృష్టికి తీసుకువెళ్ళి నిధులు తీసుకువచ్చి డ్రెయిన్ ప్రక్షాళనతో పాటు రెగ్యులేటర్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. నరసాపురం నియో జకవర్గం డెల్టా ప్రాంతం కావడంతో డ్రెయిన్ల వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిందని గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో 30వేల ఎకరాల వరి సాగు కేవలం 5వేల లోపుకు చేరిందన్నారు. రామన్నపాలెం, మొగల్తూరు, కొత్తకాయలతిప్ప గ్రామాలకు చెందిన పలువురు రైతులు దర్భరేవు డ్రెయిన్ ప్రక్షాళన, రెగ్యులేటర్ నిర్మాణ ఆవశ్యకతలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రైయిన్స్ డిఈ సత్యనారాయణ, ఏఈ పావని, సర్పంచ్ బందెల ఎలీషా. ఉప సర్పంచ్లు మేకల పరుశరామ్, బోణం నర్సింహరావు, బస్వాని ఏడుకొండలు. రైతులు ఆరేటి రాజా. యాతం పాండురంగారావు, ముక్కు పుల్లయ్య నాయుడు, లక్కు రాంబాబు, దూసనపూడి దొరబాబు, అనంతపల్లి బుల్లబ్బాయి, ఆనంతపల్లి కృష్ణ, లక్కు బాబి, పులపర్తి నానాజీ, ఎస్ఎంఆర్ నాగేశ్వరరావు, పులపర్తి సత్తిపండు, ఆకన ఏడుకొండలు, కొత్తపల్లి నాగరాజు, మునగాల అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం - తెలంగాణ ఎన్టిపిసి లో ఘనంగా జరుపుకున్న 75వ భారత రాజ్యాంగ దినోత్సవం ...



రామగుండం /నవంబర్ 26, జనం రిపోర్టర్: రామగుండం మరియు తెలంగాణ ఎన్టిపిసి లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో దేశభక్తితో జరుపుకున్నారు . రామగుండం జనరల్ మేనేజర్ అలోక్ కుమార్ త్రిపాఠి నేతృత్వంలో ఉదయం 7:00 గంటలకు ప్రభాత్ ఫేరీతో రోజు ప్రారంభమైంది. వేడుకల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్.కి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్, భారత రాజ్యాంగ నిర్మాత. సభను ఉద్దేశించి ఎ.కె. త్రిపాఠి రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "రాజ్యాంగం కేవలం మార్గదర్శకం కాదు, పౌరులుగా మన బాధ్యతలను గుర్తు చేస్తుంది. ఏ దేశ ప్రగతికైనా దానికి కట్టుబడి ఉండడం చాలా కీలకం,ఈరోజు మనం మన గొప్ప రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, దేశ నిర్మాణంలో దాని అమూల్యమైన పాత్రను మనం గుర్తుచేసుకున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ దాస్, జనరల్ మేనేజర్ తెలంగాణ సహ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర విభాగాల జనరల్ మేనేజర్ లు , హెడ్ అఫ్ హెచ్ ఆర్ హాయ్, సీనియర్ అధికారులు, యూనియన్‌లు, అసోసియేషన్‌ల ప్రతినిధులు, అనేక మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఎస్ సి /ఎస్ టి సంఘం అధ్యక్షుడు మహేంద్ర కుమార్,ఎస్ సి /ఎస్ టి అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ నవనీత్ రాథోడ్, ఎస్ సి /ఎస్ టి అసోసియేషన్) నేతృత్వంలో అసోసియేషన్ సమన్వయంతో ఈ కార్యక్రమం మొత్తం నిర్వహించబడింది.

## వార్షిక తనిఖీ లలో భాగంగా జైపూర్ ఏసీపీ ఆఫీస్ తనిఖీ చేసిన సీపీ....



రామగుండం /నవంబర్ 26, జనం రిపోర్టర్: వార్షిక తనీఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ ఏసిపి కార్యాలయమును రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తనీఖీ చేసారు. తనీఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఏసీపీ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్‌గారు ఏసిపి వెంకటేశ్వర్లు ను అడిగి



తెలుసుకోవడంతో పాటు, పెండింగ్ లో ఉన్న ఎస్ సి, ఎస్ టి కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జైపూర్ సబ్ - డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ....నేరాల కట్టడి కొసం అధికారులు సమిష్టిగా సమన్వయము తో కృషి చేయాలనీ, చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఎప్పటికప్పుడు విజిట్ లు చేస్తూ అన్ని రికార్డ్ లు పరిశీలించడంతో పాటు, అధికారులకు, సిబ్బంది కి సూచనలు చేయాలనీ ముందస్తు సమాచార సేకరణ అవరమని, జైపూర్ సబ్ డివిజన్ పరిధిలో మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, మహారాష్ట్ర సరిహద్దు ఉన్నవి కావున ఎప్పుడు అప్రమత్తం గా ఉంటూ నిఘా పెట్టి సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ సూచించారు. ఏరియా డామినేషన్ లు, కూబింగ్, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ మారుమూల గ్రామాలను సందర్శించాలని, ఫెర్రి పాయింట్స్ విజిట్ చేయాలనీ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. పేకాట, గంజాయి, గుడుంబా తయారీ, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఏలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తకుండా లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనీఖీలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, జైపూర్ డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు వేణు చందర్, రవీందర్, సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బండి రజిని



హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్: భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హసన్ పర్తి మండల కేంద్రంలో దళిత నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజినికుమార్ ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాల కోసం భారత జాతి ప్రతి పౌరుడు పోరాటం చేయాలనీ కోరారు, ఈ కార్యక్రమం లో సీనియర్ దళిత నాయకులు బోడ యుగంధర్, పోతరాజు పెద్ద ప్రభాకర్, పుల్ల నరేష్, మేకల శోభన్, రాజ్ కుమార్, బిసి నాయకులు దాది మధు, జన్ను రవీందర్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రామగుండం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేత...




రామగుండం /నవంబర్ 26, జనం రిపోర్టర్: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశవ్యాప్తంగా ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్త కిసాన్ మార్చ పిలుపులో భాగంగా మంగళవారం రామగుండం డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు సిఐటియు జిల్లా కోశాధికారి ఏంరామాచారి, మాట్లాడుతూ.. కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ సంబంధను బడా కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేయడానికి దూకుడుగా వివరిస్తున్నది, ఈ దేశ సంపదలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది. అంతేకాదు సంపద సృష్టికర్తలైన కార్మికులు రైతులకు నష్టం వాటిల్లే విధానాలు రూపొందిస్తున్నది. నేషనల్ మా మానిటైజేషన్ పేరుతో రహదారులు, రైల్వే రంగం, ఓ దరేవులు, విమానాశ్రయాలు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెడుతున్నది. ప్రభుత్వ సంస్థల ప్రవేటికరణ నిలిపివేయాలి, కార్మికుల్ని కట్టుబాటులుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, జీవోలు సవరించి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 26000/ నిర్ణయించాలి, రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించాలి, నిత్యవసర సరుకుల ధరలను నియంత్రిఒచాలి , ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి. ప్రభుత్వం తమ కార్మిక రైతు వ్యతిరేక విధానాలు మార్చుకోవాలిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం. రామాచారి, మండల కన్వీనర్ గిట్ల. లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ తుంగపిండి.మల్లేష్, టి. రవీందర్, అక్క పాక. శంకర్, ఏ.మధు నయ్య, ఏ.మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ చరిత్రను నేటి తరానికి చెబుదాం

### దీక్షా దివస్ కార్యక్రమ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్, ఎమ్మెల్సీ వాణి దేవి




హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్ : స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ఓరుగల్లు దీ ప్రత్యేక పాత్ర మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని మంగళవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు దీక్షా దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా 14 మండలాల ముఖ్యులతో సమావేశం నిర్వహించి, ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ విజయవంతం చేసేందుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, 14 మండలాల నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వాణి దేవి మాట్లాడుతూ దీక్షా దివస్ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో ఘనంగా నిర్వహిద్దాం ఉద్యమకారులను, పార్టీ శ్రేణులను కలుపుకొని విజయవంతం చేద్దాం ఉద్యమ చరిత్రను తెలిపేలా ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిద్దాం అమరవీరులను, ఉద్యమకారులను సన్మానిద్దాం అమరులకు ఘన నివాళులు అర్పించి, బీఆర్ఎస్ పార్టీ స్వరాష్ట్ర సాధన కోసం చేసిన కృషిని మరోసారి ప్రపంచానికి తెలియజేసేలా కృషి చేద్దాం నవంబర్ 29 న తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మక రోజు అప్పుడున్న పరిస్థితులలో కేసీఆర్ చేసినటువంటి.. దీక్షను చూసినటువంటివారు ప్రతి ఒక్కరు కంటతడి పెడతారని అన్నారు. చరిత్ర ఎప్పటికీ చెరిగిపోదని, కేసీఆర్ అంటే తెలంగాణ కు దిక్సూచి అని అన్నారు. మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ. నాడు ఉద్యమానికి కేంద్ర బిందువుగా ఉమ్మడి జిల్లా నిలిచిందని, నాటి ఉద్యమ సహచరుల కృషి మరవలేనిదని అన్నారు దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హనుమకొండ జిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. మలిదశ ఉద్యమానికి మలుపు, స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిలూదిన రోజు నవంబర్ 29 అని అన్నారు. తెలంగాణ వచ్చుడో. కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించారని అన్నారు. నవంబర్ 29, 2009 న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఆ రోజు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని కొనియాడారు అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, తెలంగాణ ప్రజల తెగువ, స్వరాష్ట్ర కాంక్షే తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటునకు కారణమయ్యాయని తెలిపారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి విద్యా, వైద్యం పైన.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్... బ్రహ్మాండమైన శ్రద్ధ..కార్పొరేట్ కళాశాలకు దీటుగా పాఠశాలలను అభివృద్ధి చేశారని అన్నారు. రాజ్యాంగం ప్రకారం సమన్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కొనసాగించాలన్నారు. చల్లా కామెంట్స్. కాంగ్రెస్ పరిపాలన నియంత పాలన, ఏకఛత్రాధిపత్యంలా ఉందని అన్నారు. బూతులు మాట్లాడుతున్నారని అన్నారు పబ్లిక్ ను డైవర్షన్ చేస్తూ. సంక్షేమం అభివృద్ధిని మరిచారని తెలిపారు. ఒక్క హామీని అమలు చేయలేదని , ఆర్టీసీకి ప్రభుత్వం డబ్బులు కడితేనే అది చేసినట్టు అవుతుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది.. సోనియాగాంధీ అమ్మ అంటున్నారు... 1200 మంది విద్యార్థులు చనిపోతే బలిదేవత... అన్నాడు రేవంత్ రెడ్డి. 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ తెచ్చిన వ్యక్తి కేసీఆర్ అని తెలియజేశారు.

### మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన శ్యామల వెంకటేష్...




కుత్బుల్లాపూర్ నవంబర్ 26 /నవంబర్ 26, జనం రిపోర్టర్: మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కుతుబుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన %+ూ%9 సామల వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్యామల వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ కులస్తుల సంక్షేమం కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మేడ్చల్ జిల్లా లోని అందరు బిసి కులస్తులను సంఘటితం చేసి బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బిసి లకు న్యాయబద్ధంగా రావలసిన హక్కుల సాధన కోసం అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు నివాళులులర్పించిన ఎస్ఐ




(హనుమంతునిపాడు నవంబర్ 26 జనంరిపోర్టర్ ): భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఎస్ఐ కె. మాధవరావు నివాళులులర్పించారు.ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి సిబ్బందితో కలిసి పూలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్రం రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కు అని అన్నారు.మహనీయుల అడుగుజాడల్లో మనమందరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

### బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా

## చొరవ చూపాలని రెండో డివిజన్...



నార్పల/నవంబర్ 26, జనం రిపోర్టర్: బింద్ర మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలోఅనంతపురము అర్బన్ %మీూా% శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారికి బేడ బుడగ సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో వినతిపత్రం అందచేశారు. మా కులాస్థులకు ఎస్సీ సర్టిఫికేట్లు అందేలా రాష్ట్ర, కేంద్రా ప్రభుత్వాలకు టిడిపితరఫున లేఖ రాయాలని కోరారు. టిడిపి మేనిఫెస్టోల్లో బేడ బుడగ జంగాల జాతికి ఎస్సి సర్టిఫికెట్లు అందేలా కృషి చేయాలని కోరారు. %మీూా% శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సానుకూలంగా స్పందించి బేడ బుడగ జంగాల సమస్యల పైన స్పందిస్తూ మీకు న్యాయం జరిగే విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు సిరిగిరి నారాయణస్వామి శిరిశాల అంజి,శిరిశాల రాంబాబు,శిరిశాల మల్లీ బలగోల్ల చిన్న మారెన్న, మోతి దస్తగిరి,బలగోల్ల లక్ష్మన్న తాటికొండ కదిరప్ప శిరిశాల రమేష్ రుద్రాక్షల ఆంజనేయులు శిరిశాల శేఖర్ బలగోల్ల కుల్లయప్ప, మోతి రాము మోతి మాధవ. శిరిశాల పవన్ సిరిగిరి సూరి సిరిగిరి జమ్మయ్య మోతి లోకేష్ మోతి రాజు శిరిశాల జాను తదితరులు పాల్గొన్నారు

## 75వ రాజ్యాంగ దినం సందర్భంగా నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి రేణుకుంట్ల దుర్గా ప్రసాద్ మాదిగ



హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్: వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ అంబేద్కర్ సెంటర్ లొ 75వ రాజ్యాంగ దినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం.అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగఫలాలు అనుభవిస్తున్నారు కానీ నోట్లపై అంబేద్కర్ ను ముద్రించాలని అదే సమయంలో ప్రపంచ దేశాలకి అతి పెద్ద రాజ్యాంగంగా స్వేచ్ఛాయుత చట్టబద్ధత కల్పించింది మన రాజ్యాంగం395 ఆర్టికల్స్ తో 8అంగాలు 22 అంశాలతో రూపొందించిన రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించడం జరిగింది ఇంత గొప్ప రాజ్యాంగాన్ని భారతరత్న 2 సంవత్సరాల 11నే లల 18 రోజులు భారతదేశానికి దిశా నిర్దేశంగా అందించడం జరిగింది ముఖ్యంగా సర్వసత్తాక సార్వభౌమ లౌకిక ప్రజాస్వామ్యంగా ఉండాలని కోరుకుందాం మన నియోజకవర్గంలో మామునూరులో గల ఎయిర్పోర్ట్ కు అంబేద్కర్ నామకరణం చేయాలని ప్రభుత్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలిసోజు రమణాచారి, గోపరాజు కుమారస్వామి, రేణుకుంట్లరాజయ్య, ఎర్రఅమరేందర్, పున్నమి రాజయ్య,చందర్ శ్రీ పెల్లి సుదర్శన్,దోమల సదానందం, మోతే మధుసూదన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

## మాలల సింహగర్జనకు భారీగా తరలి రండి హలో మాల చలో హైదరాబాద్ గోడపత్రిక విడుదల



అమరచింత వనపర్తి నవంబర్ 26 జనం రిపోర్టర్: హలో మాల ఛలో హైదరాబాద్ మాలల సింహగర్జన సభను విజయవంతం చేసేందుకు మాలలందరూ పెద్దఎత్తున తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ వీధ విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో డిసెంబర్ -1 మాలల సింహ గర్జన గోడ పత్రికలను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రామస్వామి, రాములు, రామ్మూర్తి, వెంకట్రాములు, శేఖర్, రమేష్, భార్గవ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేస్తా..

### ఆరెమండ మహిళ...



పొన్నూరు నవంబర్ 26. జనం రిపోర్టర్: స్థానికంగా నాకు న్యాయం జరగకపోతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్లి న్యాయం చేయమని కొడతానని గుంటూరు జిల్లా పొన్నూరు మండలం ఆరెమండ లో తన భర్త ఇంటి ముందు మూడు రోజుల నుండిధర్నా చేస్తున్న గోపిశెట్టి మౌళిక మంగళవారం మీడియా ద్వారా తెలిపారు. ఆరెమండ గ్రామానికి చెందిన గరిగంటి మొగలా బాబు, అతని తల్లి, ఆడబిడ్డ చిత్రహింసలు పెట్టి మానసికంగా వేధించారని అకారణంగా నన్ను కొట్టి ఇంటికి తరిమేసారని మీడియా ముందు వాపోయింది. కేవలం ఉద్యోగం చేస్తేనే కాపురం చేస్తానని పొంతన లేని మాటలతో నన్ను ఇంటి నుంచి గెంటి వేశారని మహిళ ఆవేదన చెందింది. 10 లక్షల ఇస్తాము విడాకులు తీసుకోమని బలవంతం చేస్తున్నారని వారికి తన పెదనాన్న సాయిబాబా వత్తాసు పలుకుతూ నన్ను బెదిరిస్తున్నాడని ఆరోపించింది. కాపురానికి మా అమ్మ బంధువులు తీసుకువస్తే ఇంటికి తాళం వేసి పరారయ్యారని ఫోను చేసిన ఫోను తీయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తనకు స్థానికంగా న్యాయం జరిగే వరకూ పోరాడతానని లేదంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరకు వెళ్లి తనకు న్యాయం చేయమని కోరతానని ఆమె తెలిపింది. స్థానిక రూరల్ పోలీసులు మహిళ విషయంలో దోబూచులాడుతున్నారని గ్రామ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కోట్ పల్లి జనం రిపోర్టర్ (నవంబర్ 26): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట్ పల్లి లో మాక్ ఎలక్షన్ నిర్వహించారు. దీనిలో భాగంగా నలుగురు విద్యార్థులు 1 మహేందర్ . 2 వర్షిత 3.సాయి చరణ్. 4 నిఖిత. పదవ తరగతి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. దీనిలో భాగంగా నలుగురు విద్యార్థులలో మొదటి స్థానంలో %జ%. వర్షిత కు 117 ఓట్లు రెండవ స్థానంలో సాయి చరణ్ కు 109 ఓట్లు మూడవ స్థానంలో మహేందర్ కు 64 ఓట్లు నాలుగవ స్థానంలో నిఖిత 03 పొందడం జరిగింది. ఈ కార్యక్రమని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డి మల్లేశం. డి మాధవరెడ్డి . నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రప్ప . ఉపాధ్యాయ బృందం . బుచ్చిరెడ్డి . మోహన్. లక్ష్మణ్. నవీన్. అంజయ్య. శ్రీనివాసులు. యాస్మిన్ . ఫాతిమా బేగం. శివ ప్రసాద్. అనిల్ . తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో

## జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు




బాపట్ల /నవంబర్ 26, జనం రిపోర్టర్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్సు 1,2%ఔ%3 ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరిచిన విషయాలను విద్యార్థులకు తెలిపారు . దేశంలో ఉన్న వివిధ ప్రాంతాలు,జాతులు, కులాలు , మతాలు మరియు భాషలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ ప్రతిని అందరి ఆమోద యోగ్యం తో రచించారని తెలిపారు . కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్స్ ను మరియు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర విశేషాలను వారి ఆశయాలను విద్యార్థులకు తెలిపారు. భారతదేశ రాజ్యాంగం ఆమోదించి నేటికీ 75 సంవత్సరములు అయినదని, భారత దేశ పురోగతికి రాజ్యాంగం ఎంతో దోహదబడినదని తెలిపారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె రాజేంద్ర మాట్లాడుతూ భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమానంతరం విద్యార్థులందరూ రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమమునకు యతీష్ బాబు లైబ్రేరియన్ , డా. ఏ ప్రవీణ్, జి రాజేంద్ర,వినయ్ కుమార్ , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారులు, భవనాల శాఖ అధికారులతో సమావేశమై సమీక్ష ,సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, నవంబర్ 26 : నందిగామ పట్టణం కాకాని నగర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మంగళవారం నాడు రహదారులు మరియు భవనాల శాఖ అధికారులతో సమావేశమై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అనంతరం మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రోడ్లు పూర్తిగా పాడైపోయాయని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఇటీవల గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చందర్లపాడు టు పొక్కునూరు గ్రామ మరమ్మత్తు పనులను శరవేగంగా పూర్తి చేశామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ నియోజకవర్గంలో చిన్నభిన్నంగా ఉన్న రోడ్లను గుర్తించి వాటి ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు నుతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ నవంబర్26: మేడ్చల్-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా శ్రీ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, వైస్ చైర్మన్ గా విట్టల్ నాయక్, ప్రథమ కార్యదర్శి, డైరెక్టర్లు కొలన్ మాధవ్ రెడ్డి మరియు గాదె వినోద్ గార్ల ప్రమాణ స్వీకరణ సందర్భంగా ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , తెలంగాణ గ్రంథాలయ పరిషద్ చైర్మన్ డా. ఎం. డీ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గార్లు ప్రమాణ స్వీకరణ మహోత్సవం మరియు నుతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రకాష్ గౌడ్ , జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, (ఎన్ ఎస్ యు) ఐ నాయకులు, (ఐ ఎన్ టి సి) నాయకులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఎటపాక నవంబర్ 26జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం,గౌరీ దేవి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కణితి శేఖర్ ఆధ్వర్యంలో '76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు' ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగం యొక్క అవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం వ్యాసరచన పోటీలు, రాజ్యాంగం మీద క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, శ్రీనివాస్ దొర, వినోద్ కుమార్, రవి, స్వరాజ్యలక్ష్మి, బాబులక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు




నందలూరు, నవంబర్ 26, జనం రిపోర్టర్ : భారత రాజ్యాంగాన్ని రూపొందించి నేటికీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలి లో ఉన్న భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నందలూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ హైమావతి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా దేశంలోని ప్రజలు స్వేచ్ఛ వాతావరణంతో జీవించడానికి ఈ రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దేశ రక్షణ పరిపాలనలతో పాటు సామాన్యులకు రక్షణ గోడల నిలిచిందన్నారు. కావున ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, చామంచి పెంచలయ్య, మురళి, సురేష్, శివ, నరసింహులు, తుమ్మది శివకుమార్, ఖాజా హుస్సేన్, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ నరసింహులు, సిబ్బంది రవి, హరి, నరసింహ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి నుండి లక్ష ఏడు వేల రూపాయలు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం/నవంబర్ 26, జనం రిపోర్టర్: ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామస్తులైన నూజెల్ల సూరిబాబు కి కొన్ని రోజుల కిందట యాక్సిడెంట్ జరిగి తన ఆరోగ్యం నిమిత్తం చేసిన ఖర్చును నేడు సీఎం సహాయనిధి నుండి లక్ష 7వేల రూపాయలు చెక్కును పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట రవి పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్ ఏపూరి సతీష్ చోడి పిండి సుబ్రహ్మణ్యం , సంకు మధు దాకారపు మధు గారు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

### ఎల్లాపూర్ గ్రామంలో నిలి చిపోయిన పల్లే దావఖాన పనులు

హసన్ పర్తి మండలం నవంబర్ 26 జనం రిపోర్టర్ : వరంగల్ నగర పరిధిలోని 65వ డివిజన్ లోని ఎల్లాపూర్ గ్రామంలో గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పల్లె దావఖాన మంజూరు అయినది ఆప్పుడు ఉన్న ప్రజాప్రతినిధులు పల్లెదవాకన పనులకు శంకుస్థాపన చేశారు. కానీ పనులు నిర్మాణ దశలోని నిలిచిపోయినాయి. ప్రస్తుతం తెలంగాణలో బిఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లాపూర్ గ్రామము లోని పల్లె దావకాన పనులు ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

### శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ని

## దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జంగారెడ్డిగూడెం/నవంబర్ 26, జనం రిపోర్టర్: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము పూచికపాడు సత్యనారాయణ రాజు జనసేన నాయకులు కోన కుమార్ మరియు నాయకులు పాల్గొన్నారు..

## అమరచింతలో భారత రాజ్యాంగ దినోత్సవం



అమరచింత వనపర్తి నవంబర్ 26 జనం రిపోర్టర్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కడప జిల్లా అమర్ చింత మునిసిపాలిటీ కేంద్రంలోని బిజెపి జండా కట్ట వద్ద పార్టీ నాయకులు మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మెర్వ రాజు క్యామ భాస్కర్ అర్జున్ అంబేద్కర్ చిత్రపటానికి. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోని అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం మన హక్కులని కాకుండా బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందని వారన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని రాజ్యాంగం వల్లే పౌరులు ఈ దేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరచింత బీజేపీ నగర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ బిజెపి సీనియర్ నాయకులు మెర్వ అనిల్ గొల్ల శ్రీనివాసులు రామకృష్ణారెడ్డి ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com